1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 1 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 1 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-

# ఏపీ బడ్జెట్.. రూ. 3.22 లక్షల కోట్లు

- వ్యవసాయానికి రూ.48 వేల కోట్లు
- అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2.51 లక్షల కోట్లు
- రాష్ట్ర రుణ సామర్థ్యం సున్నా
- అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల
- వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి అచ్చెన్నాయుడు




**అమరావతి**

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం ప్రవేశపెట్టారు. రూ.3.22 లక్షల కోట్లతో బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.48వేల కోట్లు కేటాయించారు. రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు, ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా వేశారు. అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు, ఏపీ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో రూ. 6,705 కోట్లు కేటాయించారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం పయ్యావుల కేశవ్ మాట్లాడు తూ.. రాష్ట్ర రుణ సామర్థ్యం సున్నాకు చేరుకుందని.. అప్పుల తీసుకొనే శక్తి లేని ఏకైక రాష్ట్రంగా ఏపీ మిగిలిందని - మిగతా3లో



## మార్చి 15 కల్లా బీజేపీకి కొత్త అధ్యక్షుడు

- దక్షిణాదికి బీజేపీ అధ్యక్ష పదవి ఇవ్వడం జరిగితే పలువురి పేర్లు పరిశీలించే అవకాశం
- నూతన సారథి పేరును మార్చి 15వ తేదీలోగా పార్టీ అధిష్ఠానం ప్రకటించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం
- పార్టీ సంస్థాగత ఎన్నికలు 12 రాష్ట్రాల్లో పూర్తికాగా, మరో 6 రాష్ట్రాల్లో పార్టీ విభాగం చీఫ్‌లను ఎన్నుకోవాల్సి ఉంది.
- ఆ ప్రకారం జాతీయ అధ్యక్షుడి ఎన్నిక కోసం మరో 6 రాష్ట్రాల్లో యూనిట్ చీఫ్‌లను ఎన్నుకునేందుకు కసరత్తు




## మార్చి 15 నుంచి స్పేడెక్స్ ప్రయోగాలు తిరిగి ప్రారంభం

- ఇస్రో ఛీఫ్ నారాయణన్..
- "ప్రస్తుతం ఇంటిగ్రేటెడ్ ఉపగ్రహం దీర్ఘవృత్తాకార కక్ష్యలో ఉంది
- కాబట్టి, ప్రతి రెండు నెలలకు ఒకసారి మాకు ప్రయోగానికి 10-15 రోజులు అనుకూలిస్తాయి ప్రస్తుతం ఉపగ్రహాలను వేరు చేయడానికి, రీడాక్ చేయడానికి 'సిమ్యులేషన్' ప్రయోగాలను నిర్వహిస్తున్నాము.



## ముంబై తీరంలో ఘోర ప్రమాదం..

- జాలర్లను రక్షించిన సైన్యం
- జాలర్లతో వెళ్లిన ఓ బోటు మంటల్లో చిక్కుకుంది
- భారత సైన్యం సకాలంలో స్పందించడంతో అందులో ఉన్నవాళ్లంతా ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడ్డారు.



## మళ్ళీ టికెట్ దక్కాలంటే పనితీరు మారాలి

- బడ్జెట్ కూర్పు ను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి... గ్రూపులు సహించను
- టీడీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు హితబోధ
- పార్టీని వదిలేస్తే అందరం మునుగుతాం: కేడర్ కు చంద్రబాబు వార్నింగ్
- పార్టీ పునర్నిర్మాణంపై అందరూ దృష్టి పెట్టాలన్న చంద్రబాబు
- నాయకుల పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నానని వెల్లడి
- ఎమ్మెల్యేలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు

## కూటమి వంచన

- బడ్జెట్‌పై వైఎస్సార్‌సీపీ రియాక్షన్
- సీఎంని, ఆయన కొడుకుని పొగుడుకోవడమే కనిపించింది: బడ్జెట్ పై బొత్స విమర్శలు
- బడ్జెట్ నిరాశకు గురిచేసిందన్న బొత్స
- మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం గురించి ఊసే లేదని విమర్శ
- ఇది ప్రజలకు అన్యాయం చేసే బడ్జెట్ అని వ్యాఖ్య



**అమరావతి**

బడ్జెట్ కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం చేశారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. శుక్రవారం ఆయన ఏపీ అసెంబ్లీ బయట మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రజలను వంచించిందని ధ్వజమెత్తారు. కూటమి నేతలు హామీలను విస్మరించారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారు" అని బొత్స నిలదీశారు. "గిట్టుబాటు ధరలేక రైతులు అవస్థలు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం బడ్జెట్‌తో ఎవరికీ ప్రయోజనం లేదు. రైతులు, మహిళలు, యువత - మిగతా3లో




## ట్రాఫిక్ జామ్‌లు, చొరబాటుదార్లపై కొరడా..

- ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితిపై అమిత్‌షా సమీక్ష
- దేశంలోకి బంగ్లాదేశ్, రోహింగ్యా చొరబాటుదారులకు సహకరించే నెట్‌వర్క్‌పై కఠిన చర్యలు
- అక్రమ ప్రవేశానికి డాక్యుమెంట్లు సృష్టించి, ఇక్కడే ఉండేలా సహకరిస్తున్న నెట్‌వర్క్‌పై ఉక్కుపాదం మోపాలి
- నార్కోటిక్ కేసులను సీరియస్‌గా తీసుకుని నెట్‌వర్క్ మొత్తాన్ని ధ్వంసం చేయాలి

## సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్

- గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసింది
- భవిష్యత్తులో ఏపీలో రాబోయే మార్పులు చెప్పిన పవన్
- ఈ బడ్జెట్ సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉంది
- రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా.. అభివృద్ధికి బాటలు వేసేదిగా ఈ బడ్జెట్ ఉంది



**అమరావతి**

2025-26 సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో ఈ బడ్జెట్‌పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అమరావతిలో స్వయంగా స్పందించారు. ఈ బడ్జెట్ సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా కేటాయింపులు ఉన్నాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక - మిగతా3లో

# ఏపీ బడ్జెట్.. రూ. 3.22 లక్షల కోట్లు

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. అయినప్పటికీ సీఎం చంద్రబాబు స్ఫూర్తితో బడ్జెట్ రూపొందించినట్లు చెప్పారు. 2014-19 మధ్య రాష్ట్రం రెండంకెల వృద్ధి సాధించిందన్నారు. సవాళ్లను ఎదుర్కోవ డంలో చంద్రబాబు.. ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. రాష్ట్ర విభజన కారణంగా రాజధానిని కోల్పోయిన ఏపీకి అమరావతిని ప్రజా రాజధానిగా చేసుకున్నామ న్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమరావతి పనులు పెద్దఎత్తున చేపడతామని చెప్పారు. మహారాష్ట్రకు ముంబయి, తెలంగాణకు హైదరాబాద్ ఎంత ముఖ్యమో.. మనకూ అమరావతి అంతే ముఖ్యమన్నారు. ప్రధాని మోదీ సహకారంతో ముంబయి, హైదరాబాద్ నగరాలకు సరితూగేలా అమరావతిని అభివృద్ధి చేస్తామని పయ్యావుల వెల్లడించారు.

### బడ్జెట్‌లో కేటాయింపులు

రాజధానిని పట్టాలెక్కిస్తున్నామని చెప్పిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్.. ఈ బడ్జెట్ అమరావతి నిర్మాణానికి రూ.6 వేల కోట్లు కేటాయించారు. సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ పలు పథకాలకు కార్యక్రమాలకు భారీ కేటాయింపులు జరిపారు. ఎన్టీఆర్ వైద్య భరోసాకు రూ.31,613 కోట్లు కేటాయించారు. తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.23,260 కోట్లు, వైద్యారోగ్య శాఖకు రూ.19,260 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధికి రూ.16,739 కోట్లు కేటాయించగా ఈసారి కేటాయింపులు రూ.18,848 కోట్లకు చేరాయి. మూల ధన అంచనా వ్యక్తం రూ.32,712 కోట్లు నుంచి రూ.40,635 కోట్లకు పెరిగింది. జలవనరుల అభివృద్ధి బడ్జెట్ రూ.16,705 కోట్ల నుంచి రూ.18,020 కోట్లకు పెరిగింది. పాఠశాల విద్యకు గతంలో రూ. 29,909కోట్లు ఈసారి కేటాయింపులు రూ.31,806 కోట్లకు చేరాయి. గత బడ్జెట్‌లో పరిశ్రమలు వాణిజ్యం రూ. 3,127కోట్లు కాగా ఈసారి రూ.3,156 కోట్లు కేటాయించారు. యువజన, సాంస్కృతిక శాఖకు గతంలో 322కోట్లు కాగా ఈమారు రూ.469 కోట్లకు పెంచారు. పోలవరానికి రూ.6,705 కోట్లు కేటాయించారు. బీసీ సంక్షేమానికి గత బడ్జెట్‌లో రూ.39007 కోట్లు కేటాయించగా ఈసారి నిధులను రూ.47,456 కోట్లకు పెంచారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి వరుసగా గతంలో రూ.18497 కోట్లు, రూ.7557 కోట్లు కేటాయించగా ఈసారి కేటాయింపులు ఎస్సీలకు రూ.20,281 కోట్లు, ఎస్టీ సంక్షేహానికి రూ.8,159 కోట్లకు చేరాయి. ప్రకృతి సేద్యం ప్రోత్సాహానికి రూ.62 కోట్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ. 11,314 కోట్లు, మత్స్యకార భరోసాకు రూ.450 కోట్లను కూటమి ప్రభుత్వం కేటాయించింది. ఆదరణ పథకం కోసం రూ.1000 కోట్లు,



మనబడి పథకం కోసం రూ.3,486 కోట్లు, తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు, దీపం 2.0 పథకానికి రూ.2,601 కోట్లు కేటాయించింది.

### ఏపీ బడ్జెట్‌లో ఆ రంగానికి అధిక ప్రాధాన్యత

ఏపీ శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రసంగం కొనసాగుతోంది. రాష్ట్ర బడ్జెట్ తొలిసారి రూ. 3 లక్షలు కోట్లు దాటింది. సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీలకు, అభివృద్ధి పనులకు ఎక్కువ కేటాయింపులు జరపాల్సి రావడంతో ఏపీ బడ్జెట్ రూ.3 లక్షల కోట్లు దాటింది. ముఖ్యంగా 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో సంక్షేమ రంగానికి ప్రాధాన్యత కల్పించారు. సూపర్ సిక్స్ సహా మేనిఫెస్టోలో హామీల అమలుకు 2025-26 బడ్జెట్‌లో పెద్ద పీట వేశారు. అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు రూ. 20 వేలు ఇచ్చేలా కేటాయింపులు చేశారు. తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో చదువుకునే ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇవ్వనున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లల్లో చదివే విద్యార్థులకు తల్లికి వందనం వర్తించనుంది. 1-12వ తరగతుల విద్యార్థులకు తల్లికి వందనం స్కీం వర్తించనుంది. విద్యార్థుల తల్లుల ఖాతాలో తల్లికి వందనం డబ్బులను ప్రభుత్వం జమచేయనుంది. స్కూళ్లు తెరిచే నాటికి తల్లికి వందనం పథకం అమలు చేసేలా ప్రణాళికలు రూపొందించారు.

### ఆరోగ్య భీమా పథకం...

ఎటువంటి జాప్యం లేకుండా.. కార్పోరేట్ వైద్యం అందేలా హెల్త్ ఇన్సూరెన్స్ పథకం అమలుపై బడ్జెట్‌లో ప్రస్తావించారు మంత్రి పయ్యావుల. ఈ ఏడాదిలోనే రూ. 25 లక్షలతో ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా పథకం అమలులోకి రానుంది. ఎన్టీఆర్ వైద్య సేవను కొనసాగిస్తూనే ఆరోగ్య బీమా పథకం అమలు చేయనున్నట్టు బడ్జెట్‌లో మంత్రి వెల్లడించారు.

### ఉచిత విద్యుత్

ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, చేనేతలకూ ఉచిత విద్యుత్ అమలు చేయనున్నారు. చేనేత మగ్గాలపై ఆధారపడే వారికి 200 యూనిట్ల మేర ఉచిత విద్యుత్ కేటాయించనుంది ప్రభుత్వం. అలాగే మరమగ్గాలపై ఆధారపడే వారికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించనున్నారు. నాయీ బ్రహ్మణుల సెలూన్లకు 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితం అందించేలా బడ్జెట్‌లో ప్రస్తావించారు. వృద్ధుల సంరక్షణ కోసం 12 వృద్ధాశ్రమాలు నిర్మించాలని నిర్ణయించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 7 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు వచ్చాయి. టిడ్కో ద్వారా 2 లక్షల ఇళ్ల నిర్మాణానికి బడ్జెట్టులో గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది ప్రభుత్వం. ఇళ్ల నిర్మాణం నిమిత్తం ఎస్సీలకు అదనంగా రూ. 50 వేలు, ఎస్టీలకు అదనంగా రూ. 75 వేలు ఇవ్వనున్నట్టు బడ్జెట్టులో వెల్లడించారు.

### మత్స్యకారుల కోసం...

చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు అందించే సాయాన్ని రూ. 10 వేల నుంచి రూ. 20 వేలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీపం 2.0 కింద నిధుల కేటాయింపు కేటాయించనున్నారు. అలాగే ఆదరణ పథకాన్ని కూటమి ప్రభుత్వం పునః ప్రారంభించింది

## సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్



-మొదటిపేజీ తరువాయి

క్రమశిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టిందని వివరించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా.. అభివృద్ధికి బాటలు వేసేదిగా ఈ బడ్జెట్ ఉందని ఆయన అభివర్ణించారు.

ప్రాధాన్యతల వారీగా అన్ని శాఖలకు కేటాయింపులు పెరగడంతో పాటు.. మూల ధన వ్యయాన్ని రూ.40,636 కోట్లకు పెంచడం ద్వారా మౌలిక వసతులు రాష్ట్రంలో పెరుగుతాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. తద్వారా రాబోయే రోజుల్లో రాష్ట్ర రాబడి పెంపుదలకు బాటలు వేసినట్లు అయిందన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, శాఖలకు తగిన కేటాయింపులు, సంక్షేమ ఫలాలపై తగిన దూరదృష్టితో ముందుకు వెళ్తున్న సీఎం చంద్రబాబు నాయుడికి ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ రూపొందించిన ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తోపాటు రైతాంగానికి మేలు చేసే బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడికి ఆయన అభినందనలు తెలిపారు. ఇక ఈ బడ్జెట్ కూర్పులో ఆర్థిక, ప్రణాళిక, వ్యవసాయ శాఖల అధికారులకు సైతం ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందనలు చెప్పారు.

గతేడాది మే, జూన్ మాసాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఓటరు కూటమికి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అయితే గత ఎన్నికల వేళ.. తాము అధికారంలోకి వస్తే.. ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని వైసీపీ అధినేత వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. దీంతో 2019 నాటి ఎన్నికల్లో ఆ పార్టీకి పట్టం కట్టారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. ప్రజా సంక్షేమం పేరిట బటన్లు నొక్కడం ప్రారంభించింది.

అందుకోసం కేంద్రం నుంచి భారీగా అప్పులు తీసుకు వచ్చింది. దీంతో సంక్షేమం పేరిట ప్రజల ఖాతాల్లో నగదు వేయడం తప్పించి.. రాష్ట్రాభివృద్ధిని మాత్రం పట్టించుకొన్న పాపాన పోలేదు. దీంతో రాష్ట్రంలోని అన్ని రహదారుల పరిస్థితి దాదాపుగా పూర్తి అధ్వాన్నంగా మారాయి. ఇటువంటి పరిస్థితుల్లో 2024 ఎన్నికల్లో కూటమికి ఓటరు పట్టం కట్టాడు. అదీకాక కూటమిలో బీజేపీ సైతం ఉంది.

ఈ నేపథ్యంలో కేంద్రంలోని మోదీ సర్కార్.. రాష్ట్రాభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తోంది. ఆ క్రమంలో రాజధాని అమరావతి నిర్మాణంతోపాటు రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్‌ను సైతం పూర్తి చేసేందుకు వడి వడిగా అడుగుల వేస్తోంది. మరోవైపు చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వం .. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పరిశ్రమలు తీసుకు వచ్చింది.. వస్తోంది. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సైతం ఒక్కొక్కటిగా ఈ ప్రభుత్వం అమలు చేస్తోంది.

## మళ్ళీ టికెట్ దక్కాలంటే పనితీరు మారాలి

అమరావతి



కష్టాల్లో కూడా మంచి బడ్జెట్‌ను ప్రజలకు అందించామని సీఎం చంద్రబాబు అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ బడ్జెట్ రూపకల్పన చేసినట్లు చెప్పారు. అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం చంద్రబాబు అధ్యక్షతన టీడీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బడ్జెట్‌ను ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే లు, ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. వైకాపా పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ప్రజలు గుర్తించారన్నారు. రూ. 3.22 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే అని అన్నారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యే లు అవగాహన పెంచుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలని చెప్పారు. మళ్లీ సభకు రావాలనే భావనతో ఎమ్మెల్యేల పనితీరు ఉండాలని పేర్కొన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలకు మధ్య సమన్వయం ఉండాలని స్పష్టం చేశారు. ఎక్కడా విభేదాలకు తావులేదని.. గ్రూపులు సహించ బోనని చంద్రబాబు తేల్చి చెప్పారు.

పార్టీని ఎవరూ నిర్లక్ష్యం చేయకూడదని టీడీపీ కేడర్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలవాలనే సంకల్పంతో ఇప్పటి నుంచే పని చేయాలని అన్నారు. పార్టీ పునర్నిర్మాణం అనేది నిరంతర ప్రక్రియ అని... దానిపై అందరూ దృష్టి సారించాలని చెప్పారు. పార్టీని వదిలేస్తే అందరం మునిగిపోతామని హెచ్చరించారు. అసెంబ్లీ కమిటీ హాల్లో చంద్రబాబు టీడీఎల్పీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ భేటీకి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఈ మేరకు కీలక సూచనలు చేశారు.

నాయకుల పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నానని చంద్రబాబు చెప్పారు. త్వరలోనే ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలను పిలిపించుకుని ప్రత్యేకంగా మాట్లాడతానని తెలిపారు. నేతలు అందరినీ కలుపుకుని పోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని... అనవసరమైన విషయాల గురించి మాట్లాడితే ప్రతిపక్షం అవకాశంగా తీసుకుంటుందని హెచ్చరించారు.

2019 ఎన్నికల సమయంలో వివేకా హత్య గురించి 'నారాసుర రక్తచరిత్ర' అనే పుస్తకాన్ని రాశారని... అదే నిజమని ప్రజలను నమ్మించారని చెప్పారు. వివేకా కూతురు సునీత కూడా అదే నిజమని నమ్మారని... ఆ తర్వాత నిజం తెలుసుకుని కోర్టుకు వెళ్లారని తెలిపారు. ఇటీవల జగన్ ఇంటి వద్ద చెత్త తగలబడితే... దాన్ని కూడా రచ్చ చేయాలని చూశారని... సీసీ కెమెరాల ఫుటేజీ ఇవ్వాలని పోలీసులు అడిగితే చేతులెత్తేశారని చెప్పారు. ఏప్రిల్ లోపు నామినేటెడ్ పదవులన్నింటినీ భర్తీ చేస్తామని చెప్పారు. వేసవిలో అతిసార కేసులపై మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తనతో కలిసి పాత వాళ్లు చాలా మంది ఎన్నో సంవత్సరాల నుంచి ప్రయాణిస్తున్నారని, వాళ్లకు తన మైండ్ సెట్ ఎలా ఉంటుందో తెలుసని... కొత్తవాళ్లు కూడా తన గురించి తెలుసుకోవాలని చెప్పారు. అందరూ కలిసి ప్రయాణం చేయాలని సూచించారు.

### జగన్ తో జాగ్రత్త... పూర్తి అప్రమత్తంగా ఉండాలి: సీఎం చంద్రబాబు

జగన్ తో జాగ్రత్తగా ఉండాలని... జగన్ కుట్రల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. వివేకా హత్య, కోడికత్తి డ్రామాల నెపం మనపై వేశారని వెల్లడించారు. ఆనాడు మనం అప్రమత్తంగా లేక ఎన్నికల్లో నష్టపోయామని వివరించారు. అప్పటి ఇంటెలిజెన్స్ వ్యవస్థ కూడా ఆ కుట్రలను పసిగట్టలేకపోయిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇటీవల తాడేపల్లి ప్యాలెస్ వద్ద జరిగిన అగ్నిప్రమాదంలోనూ కుట్రకోణం ఉందని అన్నారు. తాడేపల్లి ప్యాలెస్ వద్ద జరిగిన ప్రమాదంపై సీసీ కెమెరా ఫుటేజ్ అడిగినా ఇవ్వలేదని ఆరోపించారు. ఇలాంటి పరిణామాలు జరుగుతున్న నేపథ్యంలో, టీడీపీ నేతలు ఏమరుపాటుగా ఉండొద్దని సూచించారు.

# కూటమి వంచన..

-మొదటిపేజీ తరువాయి

అన్ని వర్గాలను విస్మరించారు. ధరల స్థిరీకరణ కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.3వేల కోట్లు కేటాయించింది. కూటమి ప్రభుత్వం కేవలం రూ.300 కోట్లు మాత్రమే పెట్టింది" అని బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆత్మ స్తుతి, పరనిందాగానే బడ్జెట్ సాగింది. గత ప్రభుత్వాన్ని తిట్టడం.. చంద్రబాబు, లోకేష్‌ని పొగడడం తప్ప ఏమీ లేదు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని కూటమి ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుంది. కూటమి ఇచ్చిన వాగ్దానాల్లో అరకొరగా ఒకటి రెండు తప్ప ఏమీ చేయలేదు. షూరిటీ కాదు.. ప్రజల మోసం అనాలి. మహిళలకు 15 వందలు, విద్యార్థులకు 15వేలు, రైతుకు 20వేలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కేటాయింపులు మాత్రం అరకొరగా ఉన్నాయి. 81లక్షల మంది విద్యార్థులు ఉంటే 12వేల కోట్లు కావాలి.. కానీ కేటాయింపులు 9400 కోట్లు కేటాయించారు. మిగిలినవి ఏ విధంగా ఇస్తారు. ఎక్కడ సేకరిస్తారు? చెప్పలేదు. 50 లక్షల మందికి గత ప్రభుత్వంలో రైతుభరోసా ఇచ్చాం" అని బొత్స పేర్కొన్నారు.

"అన్నదాత సుఖీభవ ఇస్తే రూ.12 వేల కోట్లు కావాలి. మహిళలు, నిరుద్యోగుల ఊసే లేదు. ఉచిత బస్సు మాట లేదు.. ఉలుకు పలుకే లేదు. రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. గత ప్రభుత్వంలో 3వేల కోట్లు మార్కెట్ ఇంటర్వెన్షన్ కోసం పెడితే.. ఇప్పుడు సున్నా తీసేసి 300 కోట్లు పెట్టారు. మిర్చి రైతుల సమస్య పై పోరాటం చేస్తే జగన్‌పై కేసు పెట్టారు. ఒక్కో కిలో, ఒక్క క్వింటా, ఒక్క బస్తా అయినా కొన్నారా?. ఎంతసేపు పొగుడుకోవడం తప్ప రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదు. బడ్జెట్ పై పూర్తి అధ్యయనం చేసిన తర్వాత మాట్లాడతా. ప్రజలనిమాటలతో గారడి చేసి మోసం చేసే బడ్జెట్ ఇది." అంటూ బొత్స ధ్వజమెత్తారు.

### అంకెలే తప్ప అభివృద్ధి కానరాలేదు: ఎమ్మెల్సీ రవిబాబు

చంద్రబాబు, లోకేష్ ని పొగిడేందుకే సరిపోయింది. వెనుక బడిన తరగతుల అభివృద్ధి కి కేటాయింపులు లేవు. ఉత్పాదక రంగంపై కేటాయింపులు జరిగితే అభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఉత్పాదకరంగంపై కేటాయింపులు లేవు. ప్రజలకు ఇచ్చిన హామీని పూర్తిగా మరిచారు. నిరుద్యోగులకు 3వేల హామీ బడ్జెట్‌లో లేదు.



ఉత్పాదకరంగంపై కేటాయింపులు లేకుండా సంపద సృష్టి అంటే కేవలం మోసం చేయడమే.

### బడ్జెట్ పేరుతో మోసం: ఎమ్మెల్సీ వరుదు కల్యాణి

ఇది పేదల వ్యతిరేక బడ్జెట్.. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజలను మోసం చేశారు. జగన్ కంటే ఎక్కువ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చాకా ఒక్క హామీ అమలు చేయలేదు. మహాశక్తికి కేటాయింపులే లేవు. నిరుద్యోగులను రూపాయి కూడా కేటాయింపు చేయకుండా నిట్టనిలువునా ముంచారు. 12 వేల కోట్లు తల్లికి వందనంకి కావాలి.. కానీ కేటాయింపులు అరకొరగా కేటాయించారు. రైతుల్ని మోసం చేశారు. కోటి 55 లక్షల మంది దీపం పథకానికి అర్హులైతే.. 95లక్షల కి కుదించారు..4వేల కోట్లు అవసరం ఐయితే రెండున్నర వేల కోట్లు మాత్రమే కేటాయించారు. గత ప్రభుత్వాన్ని తిట్టడం, లోకేష్‌ని పొగడడం పనిగా పెట్టుకున్నారు. లోకేష్‌ని పోగిడే దానిపై పెట్టిన శ్రద్ధ.. బడ్జెట్‌పై పెడితే బాగుండేది. బడ్జెట్‌పై చర్చలో హామీల అమలు గురించి ఒత్తిడి తీసుకొస్తాం

### బడ్జెట్‌పై జరిగే చర్చల్లో పోరాటం చేస్తాం: ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి

ఆడబిడ్డ నిధి గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు.. వైఎస్ జగన్ ఐఆర్ ప్రకటించడంతో ఉద్యోగులను హ్యాపీగా ఉన్నారు. కూటమి ప్రభుత్వం సంవత్సరం అవుతున్న ఒక్క ఐఆర్ కూడా ప్రకటించలేదు. మెగా డీఎస్సీ అన్నారు. నోటిఫికేషన్ ఇవ్వలేదు. 5 లక్షల మంది కోచింగ్స్ తీసుకొంటున్నారు. నిరుద్యోగ భృతి గురించి కూడా ఎక్కడా మాట్లాడలేదు. ఫీజు రియంబర్స్‌మెంట్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. బడ్జెట్‌పై జరిగే చర్చల్లో పోరాటం చేస్తాం.. వీసీలు 17 మందిని బలవంతంగా రాజీనామాలు చేయించారు. అన్ని ఆధారాలు బయట పెడతాం.. ఉన్నత విద్య మండలిలో తప్పులపై ఎంక్వయిరీ చేయిస్తాం.

### అంకెల గారడీ మాత్రమే: ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం అంకెల గారడీ మాత్రమేనని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్ అన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మూడు లక్షల కోట్ల బడ్జెట్‌లో పేదలకు ఒరిగేదేమీ లేదు. లక్ష కోట్ల అప్పులు

## మాకు పోస్టులు ఇవ్వడం లేదు.. బీజేపీ ఎమ్మెల్యేల అసంతృప్తి

**విజయవాడ :** ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని బీజేపీ శాసనసభా పక్షం అభిప్రాయపడింది. శుక్రవారం విజయవాడలో ఎమ్మెల్యే సుజనా చౌదరి నివాసంలో బీజేపీ శాసన సభా పక్షం సమావేశమైంది. ఈ సందర్భంగా ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ సమావేశానికి హాజరయ్యారు. సంకీర్ణంలో ఉన్నాం కాబట్టి సమస్యలను జాగ్రత్తగా డీల్ చేయాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో బీజేపీ కార్యకర్తలకు న్యాయం జరగడం లేదంటూ ఫిర్యాదులు వస్తున్నాయని నేతలు తెలిపారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# జగన్‌రెడ్డి దోపిడీతో డిస్కంలపై రూ.50 వేల కోట్ల అప్పు



**ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కోలుకుంటున్న డిస్కంలు**
**పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాల సమర్థ వినియోగంతో డిస్కంలపై భారం తగ్గుతోంది**
**విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఫిబ్రవరి 28)

ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించడం ద్వారా డిస్కంలపై అప్పుల భారాన్ని తగ్గిస్తున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. డిస్కంలను బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర ఇంధన శాఖ మహారాష్ట్రలోని ముంబై వేదికగా నిర్వహించిన కీలక సమావేశంలో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వర్చువల్‌గా పాల్గొన్నారు. కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ ఎస్సో నాయక్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌లతో పాటు మరో నాలుగు రాష్ట్రాల విద్యుత్ శాఖ మంత్రులు ఈ సమావేశానికి హాజరై ఆయా రాష్ట్రాల్లో డిస్కంల ఆర్థిక పరిస్థితులపై చర్చించారు. బకాయిల కారణంగా అప్పుల ఊబిలో కూరుకుపోయిన డిస్కంలను ఏ విధంగా లాభాల బాట పట్టించి ముందుకెళ్లాలనే అంశాలపై మంత్రులు సమాలోచనలు జరిపారు. అదనపు నష్టాలు, ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిస్కంల నుంచి రావాల్సిన, ఇతర మొండి బకాయిల వసూళ్ల పై కూడా ముఖ్యంగా దృష్టి సారించాలని మంత్రులు తీర్మానించారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో డిస్కంలు ఆర్థికంగా బలపడుతున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాలైన పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ లాంటి పథకాలను ఏపీ సమర్థవంతంగా వినియోగించుకొంటుందని స్పష్టం చేశారు. ఈ కారణంగా రాష్ట్రంలో డిస్కంలపై భారం తగ్గుతుందని మంత్రి గొట్టిపాటి కేంద్రానికి వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ ప్రోత్సహిస్తున్నట్లు స్పష్టం చేశారు. దీంతో విద్యుత్ కొనుగోళ్లు గతంలో పోల్చితే గణనీయంగా తగ్గినట్లు చెప్పారు. అంతేగాక గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించి రైతులకు, విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని తెలిపారు. అలాగే బ్యాటరీ స్టోరేజ్ కెపాసిటీని గతంలో అడిగినట్లుగా వెయ్యి నుంచి రెండు వేల మెగావాట్లకు పెంచాలని కోరారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ కు కేంద్రం ఇస్తున్న గ్రాంట్ ను పెంచాలని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు కేవలం లక్ష పంపు సెట్లను మంజూరు చేసిన విషయాన్ని కేంద్ర సహాయ మంత్రి దృష్టికి తీసుకెళ్లిన మంత్రి గొట్టిపాటి... వీటి సంఖ్యను నాలుగన్నర లక్షలకు పెంచాలని కోరారు. కొత్తగా ఏర్పడి, జగన్ రెడ్డి చేతిలో దోపిడికి గురైన ఈ రాష్ట్రానికి కచ్చితంగా కేంద్ర మద్దతు అవసరమని చెప్పారు. గడిచిన ఐదేళ్లలో దోపిడి తప్ప విద్యుత్ వ్యవస్థపై కానీ సంస్కరణలపై కానీ జగన్ అండ్ కో దృష్టి పెట్టలేదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కేంద్రానికి తెలిపారు. టీడీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి రూ. 17 వేల కోట్లు అప్పు ఉంటే.. గడిచిన ఐదేళ్లలో డిస్కంల అప్పు మరో రూ. 50 వేల కోట్లు పెరిగి మొత్తంగా రూ. 67వేల కోట్లకు చేరినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. దీంతో డిస్కంలు ఆర్థికంగా సర్వ నాశనం

# రహదారి భద్రత మనందరి బాధ్యత

**రోడ్డు భద్రతా నియమాలు అనుసరించి వాహనాలు నడపండి**
**మీ గమ్యస్థానాలను సురక్షితంగా చేరుకోండి**
**ప్రకాశం జిల్లా పోలీసులు**
**రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో**
**ప్రతి వాహనదారుడు పోలీసులకు సహకరించాలి**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 28)

కేంద్ర మోటార్ వెహికల్ చట్టం మార్చి ఒకటో తేదీ నుండి అమలులోకి వస్తున్నందున జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఉత్తర్వుల మేరకు ట్రాఫిక్ సిఐ వై పాండురంగారావు పెరిగిన ట్రాఫిక్ చలానాల గురించి ఒంగోలు ట్రాఫిక్ పోలీస్



స్టేషన్‌లో తెలిపారు. ఈ నెల 1వ తేదీ నుంచి కొత్త చలానాలు అమలులోకి వస్తున్నందున ప్రజలందరూ విధిగా ట్రాఫిక్ రూల్స్

4

# సుదీర్ఘ సేవలందించి పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్‌ను సన్మానించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్

**పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్ష**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 28)

పోలీసు శాఖలో చేరి దాదాపు 42 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు అమూల్యమైన సేవలు అందించి పోలీస్ ఉన్నతాధికారులు అభినందనలు పొందుతూ శుక్రవారం పదవీ విరమణ పొందిన జిల్లా ఆర్మ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కె.డేవిడ్ రాజును జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి జ్ఞాపికను అందజేసి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే కానీ తన వ్యక్తిత్వానికి కాదని, సుదీర్ఘ కాలం పాటు విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను, కఠిన పరిస్థితులను ఎదుర్కొని ఉద్యోగ బాధ్యతలను విజయవంతంగా ముగించడం ఆనందదాయకమని, విధి నిర్వహణలో ఎంతో నిబద్ధత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, ఆర్మ్ విభాగంలో కేటాయించిన అన్ని విధులు చక్కగా నిర్వర్తించడం అభినందనీయమన్నారు. పదవి విరమణ అనంతర జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో, ఆనంద ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాక్షించారు. భవిష్యత్లో ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని, పోలీస్ శాఖ ఎల్లవేళలా



వారికి తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పదవీ విరమణ పొందాక వచ్చే పెన్షన్, తదితర ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ (ఎస్పీ అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు,

(తరువాయి 4లో...)



# ఇంటి వద్దకే అన్ని సేవలు

**మెప్మా, హెూం ట్రయాంగిల్ సంయుక్త ఆధ్వర్యంలో అరచేతిలో సకల సేవలు**
**ప్లంబింగ్ సేవలు, విద్యుత్ సేవలు, గృహప్రకరణాలు,**
**రిపేరింగ్ సేవలకు కొత్త యాప్ ఏర్పాటు**
**మీకు ఉన్న నైపుణ్యంతో మీ ఊరిలోనే సేవలు**
**చక్కటి ఆదాయాన్ని పొందేలా సదవకాశం**
**యాప్ ద్వారా బుక్ చేసుకున్న, ఫోన్ చేస్తే చాలు**
**టెక్నిషియన్లు ఇంటి వద్దకే వచ్చి సేవలు అందిస్తారు**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 28)

ఇంటిలో ఏదైనా వస్తువు పాడైతే రిపేరు కోసం పరుగులు పెట్టాల్సిన పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయి. ఏసి చెడిపోయిన గ్రీజర్ పాడైన, కార్పెంటర్ పని పడిన, పైపు లైన్‌లు లీకేజీలు ఉన్న నగరాలు, పట్టణాల్లోని సాధారణ గృహస్తులు పడే ఇబ్బందులు అంతా ఇంతా కాదు. ఎవరిని సంప్రదించాలో, మెకానిక్ లు ఎక్కడ ఉంటారో తెలియదు. తెలిసిన ఎంత మొత్తం తీసుకుంటారు అన్న సందేహాలు, ఈ సమస్యలకు పరిష్కారం చూపుతూ మెప్మా అధికారులు కొత్త యాప్‌ను అందుబాటులోకి తీసుకు వస్తున్నారు. సర్వీస్ ప్రొవైడర్స్ నమోదు కార్యక్రమం పేరుతో పట్టణాలలోని చేతివృత్తుల వారి వివరాలను దరఖాస్తుల రూపంలో తీసుకుని వారిని యాప్ ద్వారా అనుసంధానం చేసి వారి ద్వారా ఇంటి వద్దకే సేవలు అందించాలన్నది ఈ యాప్ యొక్క ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతం పెద్ద పట్టణాలల్లో కొనసాగుతున్న ఈ విధానాన్ని ఇకపై పట్టణాలలో అందుబాటులోకి రానుంది. హైదరాబాదుకు చెందిన హెూమ్ ట్రయాంగిల్ సంస్థతో మెప్మా అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రకాశం జిల్లాలోని 6 మున్సిపాలిటీలలో మెప్మా ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28వ తేదీన హెూం ట్రై యాంగిల్ నందు శిక్షణా కార్యక్రమములో భాగంగా ఎలక్ట్రిషియన్‌లు, బ్యూటీషియన్‌లు ప్రకాశం జిల్లాలో మెప్మా ద్వారా కేకే కంప్యుటర్ వారి సమక్షంలో మై హెూం ట్రయాంగిల్ యాప్ నందు సర్వీస్ ప్రొవైడర్స్‌కు శిక్షణ నిర్వహించి వారిని పోర్టల్ నందు అన్‌బోర్డింగ్ చేయటం జరిగినది. అనంతరం ఫోన్ నెంబర్లు చిరునామాలతో సహా యాప్ లో పొందుపరుస్తారు. గుర్తింపు కార్డులు ఇస్తారు వినియోగదారులలో ఎలా మెలగాలి అనేది కూడా తెలియజేసి మెప్మా ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్ ను త్వరలో అందుబాటులోకి తీసుకొని వస్తున్నారు. ఇందులో వడ్రంగులు, ప్లంబింగ్ విద్యుత్ ఉపకరణాలు, ఏసీ, వాషింగ్ మిషన్, వాటర్ ప్యూరిఫైయర్, గీజర్, బ్యూటీషియన్, పురుషులు స్త్రీలు తదితర సేవలందించే వారంతా ఇందులో ఉంటారు. ఈ డేటా ను మై హెూమ్ ట్రయాంగిల్ సంస్థకు అనుసంధానం చేస్తారు. సేవలు అవసరమైన వారు యాప్ ద్వారా బుక్ చేసుకుంటే సంబంధిత సిబ్బందిని పంపించే ఏర్పాటు చేస్తారు. ఎంపికైన వారికి ప్రతి నెల కనీసం 15 వేల రూపాయలు ఆదాయం వచ్చేలా చూడాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నారని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి శ్రీహరి తెలియజేశారు. ఇందులో మెప్మా అధికారులు టీఈ (ఎల్‌హెచ్) ఎన్ జయ కుమార్, టీఈ (హెచ్ఎన్,ఎస్ఎస్) డి సంతోష్ కుమార్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ ఆర్గనైజర్‌లు, తదితరులు పాల్గొన్నారు.



# జగన్‌రెడ్డి దోపిడీతో డిస్కంలపై రూ.50 వేల కోట్ల అప్పు

అయినట్లు కేంద్రానికి వివరించారు. జగన్ ప్రభుత్వంలో డిస్కంలకు రావాల్సిన సబ్సిడీలను సకాలంలో చెల్లించలేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డిస్కంలు రూ. 11,352 కోట్లు చెల్లించి పునర్జీవం పోసినట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఒక్క అవకాశాన్ని కూడా వినియోగించుకోలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# సుదీర్ఘ సేవలందించి పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్‌ను సన్మానించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్

ఒంగోలు డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామరెడ్డి, ఏఆర్ ఎస్ఐ తిరుపతి స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.



PRAKASAM POLICE

NEW CENTRAL MOTOR VEHICLE ACT- 1988 (AMENDMENT IN 2019)

OBEY TRAFFIC RULES OR PAY THE FINES AS BELOW

| SECTIONS | VOILATIONS / OFFENCES | FINES |
|---|---|---|
| 194 (D) | NON - WEARING OF HELMETS (A) RIDER (B) PILLION | 1000/- 1000/- |
| 181 | DRIVING WITHOUT LICENCE | 5000/- |
| 196 (A) | WITH OUT INSURANCE CERTIFICATE | 2000/- FIRST OFFENCE 4000/- SECOND OFFENCE |
| 190 (2) | WITH OUT POLLUTION CERTIFICATE MODIFIED SILENCERS | 1500/- |
| 184 | DRIVING DANGEROUSLY I.E.USE OF HAND HELD COMMUNICATIONS DEVICES (CELL PHONE) WHILE DRIVING | 1500/- FIRST OFFENCE 10000/- SECOND OFFENCE |
| 177 | DRIVING WITH OUT UNIFORM, WITH OUT IRREGULAR NUMBER, WITH OUT DOCUMENTS | 150/- FIRST OFFENCE 300/- SECOND OFFENCE |
| 179 (1) | OBSTRUCTION TO THE CHECKING OFFICER | 750/- |
| 194B (1) | NOT - WEARING OF SEAT BELTS (A) RIDER (B) CO PASSENGER | 1000/- 1000/- |
| 192 | WITH OUT REGISTRATION WITH OUT RENEWAL OF REGISTATION WITH OUT FITNESS CERTIFICATE | 2000/- FIRST OFFENCE 5000/- SECOND OFFENCE |
| 189 | RACING AND TRIALS OF SPEED | 5000/- FIRST OFFENCE 10000/- SECOND OFFENCE |
| 183 | OVER SPEED | 1000/- |
| 194C | TRIPPLE RIDING | 1000/- |

# రహదారి భద్రత మనందరి బాధ్యత

పాటిస్తూ, తమ వాహనాలకి సంబంధించిన ఉపయోగంలో ఉన్న డాక్యుమెంట్స్ అన్ని కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఎవరు కూడా పెరిగిన చలానాల బారిన పడవద్దని, ప్రతి వాహనదారుడు పోలీస్ వారికి సహకరించాలని తెలియపరిచారు. (ఉదాహరణకు గతంలో శిరస్త్రాణం (హెల్మెట్) లేకుండా వాహనాన్ని నడిపినందుకు 135 రూపాయలు ఉండగా, ప్రస్తుతం రూ.1000 రూపాయలు, అదేవిదంగా అన్నిరకాల చలనాలు పెరిగినాయి.) లైసెన్స్, రిజిస్ట్రేషన్, బీమా డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని, హెల్మెట్, సీటు బెల్టు ధరించాని, మద్యం తాగి డ్రైవింగ్ చేయడం చేయకూడదు. వాహనదారులు కేంద్ర మోటార్ వెహికల్ చట్టం గురించి తెలుసుకోవడం, ట్రాఫిక్ నియమాలను పాటించడం చాలా ముఖ్యమన్నారు. ఇది రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి, రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి సహాయపడుతుందన్నారు. అందరూ అమెండ్మెంట్ అయిన వాహన చట్టాన్ని గౌరవిస్తూ, అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, జరిమానాల బారిన పడకుండా ఉండాలని ప్రకాశం జిల్లా పోలీసులు ప్రజలను కోరారు. ఈ మీడియా సమావేశంలో ట్రాఫిక్ ఎస్ఐలు డి శ్రీనివాసరావు, నజీర్ భాష, మాల్యాద్రి, అస్లాం, సిబ్బంది ఉన్నారు.

# రెడ్ల అన్నదానసత్రంలో మజ్జిగ పంపిణీ



(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, ఫిబ్రవరి 28)
శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి వారి మహాశివరాత్రి రథోత్సవం పురస్కరించుకొని విచ్చేయుచున్న భక్తులకు రెడ్ల అన్నదాన సత్రం ప్రాంగణంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వైసీపీ కన్వీనర్ సింగారెడ్డి పోలీరెడ్డి, మాజీ ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎడ్ల పందాల పోటీలు ప్రారంభించిన వైపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఫిబ్రవరి 28)
శివరాత్రి పండగను పురస్కరించుకొని త్రిపురాంతకం పట్టణంలోని త్రిపురాంతకేశ్వరస్వామి క్షేత్రం వద్ద ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి ఎడ్ల పందాల పోటీలను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వేలాదిగా ప్రజలు పాల్గొని ఎద్దుల పోటీలను తిలకిస్తున్నారు. కార్యక్రమంలో కమిటీ నాయకులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీడీఓ హనుమంతరావు జన్మదిన వేడుకలు






(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 28)
కనిగిరి మండల ఎంపీడీఓ హనుమంతరావు జన్మదిన వేడుకలు వారి కార్యాలయంలో ఏపీ ఎన్జీవో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగంపల్లి రాంప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ కనిగిరి మండలం పరిధిలో విధి నిర్వహణలో నిబద్ధత చూపుతో సాటి ఉద్యోగులందరికీ ఆదర్శప్రాయంగా నిలిచిన వ్యక్తి హనుమంతురావు అని ఆయన అన్నారు. నేటి తరం ఉద్యోగులకు ఆదర్శంగా ఎంపీడీవో హనుమంతరావు ఉన్నారని ఆయన అన్నారు. వారి విధి నిర్వహణ నేటితరం ఉద్యోగులు అలవర్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఈఓపిఆర్‌డి ఎం రామ్మోహన్‌రెడ్డి, ప్రజా హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ళ మల్లికార్జునరావు, రాష్ట్ర బ్రాహ్మణ సంఘం రాష్ట్ర సెక్రటరీ సంగరాజు సాయి మనోజ్, పంచాయితీ సెక్రటరీ హరి నారాయణ, కే అంకంరాజు, వేల్పుల రవి, జిలాని, లాయర్ రామచంద్రుని కిషోర్, హనుమంతరావుని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో హనుమంతరావు జన్మదినోత్సవ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

# టైలర్స్ కృషి మరువలేనిది

**టైలర్స్ అసోసియేషన్ అభివృద్ధికి లక్ష విరాళం**
**వైపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు**










(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఫిబ్రవరి 28)
పట్టణంలోని టైలర్స్ భవన్ వద్ద టైలర్స్ అసోసియేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "టైలర్స్ డే" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రతి మనిషి అందంగా కనిపించడంలో టైలర్ పాత్ర ప్రముఖమైనదని, ప్రతి టైలర్‌ని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. టైలర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, సీఎం చంద్రబాబు టైలర్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు కోరతానని టైలర్స్‌కి హామీ ఇచ్చారు. ఎరిక్షన్ బాబు సొంత నిధులతో లక్ష రూపాయల విరాళాన్ని టైలర్స్ అసోసియేషన్ అభివృద్ధికి అందిస్తానని తెలిపారు. టైలర్స్ అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ ఎరిక్షన్ బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టైలర్స్ సొసైటీ అధ్యక్షుడు మల్లికార్జున, జిల్లా షేక్ మస్తాన్ వలి, పట్టణ టైలర్స్ నాయకులు,
టీడీపీ కూటమి నాయకులు మండల కన్వీనర్ చేకూరి సుబ్బయ్య ,వేగినాటి శ్రీను, తోట మహేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి ఒలంపియాడ్ స్కూల్లో

# ఘనంగా నేషనల్ సైన్స్ డే కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కె జాలిరెడ్డి, ఉలవపాడు ఎస్ఐ కె అంకమ్మ**

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 28)
మండల కేంద్రమైన ఉలవపాడు శ్రీ సాయి ఒలంపియాడ్ స్కూల్ నందు శుక్రవారం 2025 వైజ్ఞానిక ప్రదర్శన "నేషనల్ సైన్స్ డే" నిర్వహించారు. ఈ సందర్భంగా ఉలవపాడు సబ్ ఇన్స్పెక్టర్ అంకమ్మ , వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కేశవరపు జాలి రెడ్డి, శ్రీ సాయి ఒలంపియాడ్ స్కూల్ కరస్పాండెంట్ వెంకట శేషమ్మ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ అంకమ్మ మాట్లాడుతూ ఈరోజు మనం ఈ సైన్స్ డే జరుపుకొనుటకు కారణం సర్ సి.వి.రామన్ "రామన్ ఎఫెక్ట్" కనుగొన్న సందర్భంగా ఈరోజును ఇంత ఘనంగా నిర్వహించుకుంటున్నాము. ప్రతి విద్యార్థి తన అనుకున్న రంగంలో రాణించుటకు విషయ పరిజ్ఞానం చాలా అవసరం, ఆలస్యమైనప్పటికీ ఆగి ఆ విషయం గురించి కూలంకుశంగా తెలుసుకోవడం అవసరమని చెప్పారు. మన నిత్య జీవితంలో సైన్స్ ప్రముఖ పాత్ర వహిస్తుంది, కనుక ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతి విద్యార్థి పాల్గొనడం ద్వారా రాబోయే కాలంలో సైన్స్ మరింతగా అభివృద్ధి చెందుటకు దోహదం చేస్తుందని తెలిపారు. వైసీపీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జాలి రెడ్డి మాట్లాడుతూ భారత్ గడ్డపైనే చదువుకుని, తలమానికమ్మైన పరిశోధనలు జరిపి స్కెన్స్‌లో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి సీవీ రామన్ విద్యార్థులు అందరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని దేశం కోసం మేధావులుగా మారాలని తెలిపారు.








శ్రీ సాయి ఒలంపియాడ్ స్కూల్ కరస్పాండెంట్ కె.వి. శేషమ్మ మాట్లాడుతూ ఈ ఏడాది భారత ప్రభుత్వం 'ప్రపంచ సంక్షేమం కోసం ప్రపంచ సైన్స్' అనే థీమ్‌ను తీసుకొనడం ద్వారా సైన్స్ మరి ఎక్కువగా అభివృద్ధి చెందుతుందని. భారతదేశ విద్యార్థుల్లో ఉండే ప్రతిభ దేశ ప్రగతికి దోహదం చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీ సాయి ఒలంపియాడ్ స్కూల్ ప్రిన్సిపల్ ఎల్ మౌనిక, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో సామాన్య ప్రజలకు మొండి చేయి

## ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 28)

గుంటూరు శాసనమండలి ఆవరణలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనమండలి సభ్యులతో కలిసి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది ఎన్నికల సందర్భంగా ఉద్యోగులు, నిరుద్యోగులను కూటమి పార్టీలు హామీలతో ఆకట్టుకున్నారు. 2019లో మాజీ సీఎం జగన్ మొదటి కాబినెట్ లోనే ఉద్యోగులకు 29 శాతం ఐఆర్ ప్రకటించారు 23 శాతం పీఆర్సీని ఇచ్చారు. కూటమి ప్రభుత్వం మంచి ఐఆర్ ఇస్తామని, పీఆర్సీని అమలు చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు. ఈ బడ్జెట్‌లో ఐఆర్ ప్రకటిస్తారు, పీఆర్సీ కోసం కమిటీ వేస్తారని అందరూ ఆశగా ఎదురుచూశారు. కానీ ఎక్కడ దానిపై ప్రస్తావన లేదు. నిరుద్యోగులకు సంబంధించి మెగా డీఎస్సీ అని ప్రకటించి, ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. కొత్త ఉద్యోగాల గురించి ఎక్కడా ప్రభుత్వం నుంచి స్పష్టత లేదు. నిరుద్యోగులకు ఇస్తామన్న భృతి పై కేటాయింపులు లేవు. విద్యార్థులకు గత ఏడాదికి సంబంధించి మూడు క్వార్టర్ల బకాయిలను కూడా చెల్లించలేదు. ఇప్పటి వరకు ఆరు క్వార్టర్ల ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్‌లో పెట్టారు. పరీక్షలు పూర్తవుతున్న నేపథ్యంలో బకాయిలు ఉన్నాయంటూ విద్యాసంస్థల యాజమాన్యాలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. రాష్ట్రం అప్పుల పాలయ్యిందని గత ప్రభుత్వంపై నిందలు వేశారు. ఈ రోజు బడ్జెట్ లో జగన్ గారు 2023-24లో కేవలం రూ.79 వేల కోట్లు మాత్రమే అప్పులు తీసుకువచ్చారని రాశారు. అన్ని పథకాలు అమలు చేసిన తరువాత కూడా చేసిన అప్పులు ఇవి. కానీ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలకు గానూ ఏ పథకాన్ని అమలు చేయకుండానే ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1.04 లక్షల కోట్లు అప్పులు చేస్తామని, గత ఏడాది రూ.98,576 కోట్లు అప్పులు చేశామని బడ్జెట్‌లో ప్రకటించారు. బడ్జెట్ లోని డొల్లతనంపై సభలో నిలదీస్తాం 3వ తేదీన వీసీల బలవంతపు రాజీనామాలపై ఆధారాలు బయటపెడతామన్నారు. రాష్ట్రంలో వీసీల రాజీనామాలపై మంత్రి నారా లోకేష్‌కు ఆధారాలు ఇస్తామని చెప్పాం. పంతొమ్మిది మంది వీసీలను బెదిరించి రాజీనామాలు చేయించారు. మూడో తేదీన అన్ని ఆధారాలను సమర్పించబోతున్నామన్నారు. వీసీలు ఇచ్చిన రాజీనామాల్లో ఏపీ ప్రభుత్వం నుంచి సూచనలు, ఉన్నత విద్యామండలి చైర్మన్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు రాజీనామా చేస్తున్నట్లు రాశారు. బలవంతంగా చేయించారనేది దానిని బట్టి అర్థమవుతోందన్నారు. వీసీల వద్దకు వెళ్లి టీడీపీ గుండాలు బెదిరించి రాజీనామాలు చేయించారు. దీనికి సంబంధించిన వీడియోలను కూడా సమర్పిస్తామన్నారు. ఈ ఘటనలపై మీడియాలో వచ్చి కథనాలు, వీడియోలను కూడా అందచేస్తామన్నారు. రెండు రోజుల్లో రాజీనామా చేయాలంటూ ఉన్నత విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశించారు. దీనిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి. వీసీలపై దాడులకు తెగబడిన వారికి నామినేటెడ్ పదవులు కూడా ఇచ్చారు.

# ఎస్సీల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### బడ్జెట్‌లో ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు కేటాయింపు

### నగరపంచాయతీ టీడీపీ ఎస్సీ సెల్ అద్యక్షులు జ్యోతి మల్లిఖార్జున



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 28)

రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని పొదిలి నగర పంచాయతీ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు జ్యోతి మల్లిఖార్జున శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్సీల అభివృద్ధి కోసం రూ.20,281 కోట్లు కేటాయించారని తెలిపారు. ఎస్సీల పట్ల ప్రభుత్వం చూపిన ఆదరణ మరువలేనిదన్నారు. నిధుల కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు ఎస్సీల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

# గడ్డం శ్రీ హరి అంత్యక్రియలకు ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 28)

పొదిలి నగర పంచాయతీలోని కంభాలపాడు గ్రామంలో గురువారం గడ్డం శ్రీహరి అకాలమరణం పొందారు. ఆయన అంత్యక్రియలకు ఇవ్వాల్సిన ఆర్థిక సాయం గురువారం రథోత్సవం కారణంగా ఇవ్వలేకపోయారు. శుక్రవారం వారి కుమార్తెలకు మానవతా స్వచ్ఛంద సేవా కార్యాలయంలో రూ.5,000ల చెక్‌ను అందించినట్లు అధ్యక్షుడు సామంతపూడి నాగేశ్వరరావు తెలిపారు. ఆయన వెంట కార్యదర్శి అశోక్ బండి, ట్రెజరర్ సోమిశెట్టి చిరంజీవి, శాంతి కమిటీ సభ్యులు ఎద్దు నగేష్, కంభాలపాడు సభ్యుడు బిజ్జా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 28)

మండల పరిధిలోని పెదపట్టపుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎస్ కే సలీం భాష ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఇంగ్లీష్ భాషలో వారి యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఇంగ్లీష్ భాష పట్ల విద్యార్థుల మక్కువను ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీషు ఉపాధ్యాయులు కె వి రాజు, అనురాధ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల కుటుంబం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 28)

మహాశివరాత్రి పండగ సందర్భంగా కొత్తపట్నం మండలం మడనూరు గ్రామం శివాలయం దేవస్థానంలో రథోత్సవం కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, సతీమణి దామచర్ల నాగసత్యలతలు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి నుంచి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి వేద ఆశీర్వచనాలు అందుకున్నారు.





# ముస్లింలకు అండ తెలుగుదేశం జెండా

### సీఎం చంద్రబాబు జనరంజకమైన బడ్జెట్

### టీడీపీ ప్రకాశం జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 28)

ముస్లింలకు అండ తెలుగుదేశం జెండా అని నిరూపించిన సీఎం చంద్రబాబు జనరంజకమైన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ చరిత్ర బడ్జెట్లో 2025 నందు అల్పసంఖ్యాక వర్గాల (మైనారిటీల) బడ్జెట్‌కు 5434 కోట్లు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మైనారిటీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫారుక్, రాష్ట్ర మైనార్టీ సలహాదారులు ఎం ఏ షరీఫ్‌లకు తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రసూల్ మాట్లాడుతూ ఇది జనారంజకమైన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఈ బడ్జెట్ దోహదపడుతుంది అన్నారు. మైనార్టీల అభివృద్ధికి ఎన్నడూ తెలుగుదేశం పార్టీనే ఆదుకుంటుంది అని గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉర్దూ యూనివర్సిటీ కి 2000 ఎకరాలలో ఏర్పాటు, నాంపల్లిలో హాజ్ హౌస్ నిర్మాణం, పాతబస్తీ అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం, ప్రస్తుతం కడపలో హాజ్ హౌస్ 90% పూర్తి చేయడం జరిగింది. ఇమామ్ మౌజన్ లకు జీతాలు మొదలుపెట్టిందన్నారు టీడీపీ పార్టీనేనన్నారు. అంతేగాక ముస్లిం వెనుకబడిన వారనీ దుకాణ్ మకన్, ఆదరణ పథకం, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది టీడీపీనే షాదిఖానా, ఖాభారస్తాన్ లకు నిధులు కేటాయించి అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర చరిత్రలో 5434 వేల కోట్ల బడ్జెట్ కేటాయించడమే దానికి నిదర్శనమని ఈ సందర్భంగా తెలియజేశారు. రేపటి నుండి మొదలుకాబోతున్న రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులు 1గంట ముందే ఆఫీస్‌ల నుంచి వెళ్లేందుకు అనుమతించబడిందన్నారు. నమాజ్‌కు మసీద్‌లలో అవసరమైన ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయటం ఎంతో సంతోషదాయకమని రసూల్ ఎన్డీఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# నాయుడుపేట రైల్వే స్టేషన్‌లో తాగునీటి కొరత

### వెంటనే చర్యలు తీసుకోవాలని

### తిరుపతి ఎంపీ గురుమూర్తి లేఖ

(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట, ఫిబ్రవరి 28)

నాయుడుపేట రైల్వే స్టేషన్‌లో తాగునీటి కొరత సమస్య తీవ్రంగా ఉందని ప్రయాణికుల నుంచి అందిన విజ్ఞప్తులు, వార్తా కథనాల ద్వారా తెలుసుకున్న తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్‌కు లేఖ రాశారు. చెన్నై, విజయవాడ, హైదరాబాద్ వంటి ప్రధాన పట్టణాలకు నాయుడుపేట రైల్వే స్టేషన్ ద్వారా సమీప గ్రామాల ప్రజలు నిత్యం ప్రయాణిస్తున్నారని తెలిపారు. రోజురోజుకూ ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో తాగునీటి సౌకర్యాలు లేకపోవడం వల్ల ప్రయాణికులు, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారని ఎంపీ పేర్కొన్నారు. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని, తక్షణమే తగిన చర్యలు తీసుకుని తాగునీటి కొరత నివారించాల్సిందిగా ఎంపీ మద్దిల గురుమూర్తి విజ్ఞప్తి చేశారు. అదనపు వాటర్ డిస్పెన్సర్లు ఏర్పాటు చేయడంతో పాటు, ఇప్పటికే ఉన్న వాటిని సక్రమంగా నిర్వహించి, నిరంతర తాగునీటి సరఫరా అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని లేఖ ద్వారా కోరారు.


# పశువులకు గాలికుంటు టీకాలు

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 28)

మండలంలోని పశువులన్నిటికీ మార్చి 1 తేదీ నుండి 30 తేదీ వరకు ఉచితంగా గాలికుంటు టీకాలు చేస్తామని శుక్రవారం పొన్నలూరు, చౌటపాలెం పశు వైద్యాధికారులు కోటేశ్వరరావు, జె శివరామకృష్ణలు ఒక ప్రకటనలో తెలిపారు. గాలికుంటు వ్యాధి సోకిన పశువులలో పాల ఉత్పత్తి మరియు పని సామర్థ్యం ఘననీయంగా తగ్గిపోతుంది, చూడి పశువులు ఈసుకు పోవటం ,అలాగే పాలు తాగే దూడలలో మరణాలు కూడా సంభవిస్తాయి. పశువులకు వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తగా గాలికుంటు టీకాలు వేయించుకోవాలని మండలంలో ఉన్న పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

# సూపర్ సిక్స్ వాగ్దానాలను విస్మరించిన ఏపీ బడ్జెట్

### ఐయఫ్‌టియు రాష్ట్ర నాయకులు ఆర్ మోహన్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 28)

ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 2025 -26 వార్షిక బడ్జెట్ ప్రతిపక్షంలో ఉండగా టిడిపి ప్రభుత్వం చేసిన వాగ్దానాలను విస్మరించిందని ఐయఫ్ టి యు రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఆర్. మోహన్ విమర్శించారు , ఆర్థిక మంత్రి పయ్యావులకేసు ప్రవేశపెట్టిన మూడు లక్షల ఇరవై రెండు వేల కోట్ల బడ్జెట్లో నిరుద్యోగి భృతి ప్రస్తావన లేదు, మహిళలకు ఉచిత బస్సు కు కేటాయింపులు లేవు. అలాగే వ్యవసాయ రంగంలో రైతులు పండించిన పంటలకు గుట్టుబడతారు కల్పించేందుకు ఏర్పాటు చేయాల్సిన ధరల స్థిరీకరణ నిధికి 3000 కోట్ల రూపాయలు కేటాయించాల్సింది ఉండగా 300 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని, అన్నదాత సుఖీభవ పీఎం కిస్కాన్ పథకానికి 13,500 కోట్ల రూపాయలు అవసరం ఉండగా 6, 300 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని , వైద్య విద్యారంగానికి ఆరు శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా 2.5% నిధులు మాత్రమే కేటాయించారని, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు సాగునీరు తాగునీరు అందించే వెలుగొండ ప్రాజెక్టుకు 4,000 కోట్ల రూపాయలు అవసరం ఉండగా, ఈ బడ్జెట్లో 2000 కోట్ల రూపాయలు కేటాయించాలని వెలుగొండ ప్రాజెక్టు ప్రాంత ప్రజలు డిమాండ్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం విస్మరించి 359 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించిందని,వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఇవ్వాల్సిన ఆర్‌ఆర్ ప్యాకేజీ కింద 1000 కోట్ల అవసరం ఉండగా 116 కోట్ల మాత్రమే కేటాయించారని, అలాగే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును తిరిగి పునరుద్ధరిస్తామని వాగ్దానం చేసిన కూటమి రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమం విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుంచి ఇతర పథకాలకు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తరలించిన నిధులను తిరిగి జమ చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో రవాణా రంగ కార్మికుల సంక్షేమాన్ని కూడా విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి నిధులు కేటాయింపులో కోత విధించారు. ఒదువలన ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలు చేసి ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి నిధులు పెంచాలని వ్యవసాయ కూలీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు రూ.3000 కోట్ల రూపాయలు ధరల స్థిరీకరణ నిధికి కేటాయించాలని డిమాండ్ చేశారు.

# అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 28)

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై శుక్రవారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ఆదాయం, అప్పులు బేరీజు వేసుకుంటూ ప్రాధాన్యత క్రమంలో పథకాల అమలుకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం తాజాగా మరో అడుగు ముందుకు వేసిందని జనార్దన్‌రావు తెలిపారు. విద్యార్థుల చదువులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ తల్లికి వందనం పథకం అమలుకు బడ్జెట్లో రూ.9,407 కోట్లు నిధులు కేటాయించడం శుభ పరిణామం అన్నారు. బీసీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో పెద్దపీట వేసిందని కొనియాడారు. బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వం మరోసారి బీసీల పట్ల తనకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకుందని తెలిపారు. ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు కోసం రూ.6,705 కోట్లు కేటాయిండాన్ని తను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలు, మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకుందని తెలిపారు. పాఠశాల, ఉన్నత విద్య, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, పురపాలక, జల వనరులు, గృహ నిర్మాణ శాఖలకు నిధులు కేటాయించిన కూటమి ప్రభుత్వం చేపట్టి అభివృద్ధిని చెప్పకనే చెప్పిందని అభిప్రాయపడ్డారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు బడ్జెట్లో పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిన ప్రభుత్వం రైతు పక్షపాతిగా నిలిచిందని తెలిపారు. పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు అన్ని రంగాల అభివృద్ధికి ముందుచూపుతో నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# అంకెల గారడీ.....అమలు శూన్యం

### రాష్ట్ర బడ్జెట్ పై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఎద్దేవా



(షణ్ముఖ వెలుగు, తిరుపతి, ఫిబ్రవరి 28)

రాష్ట్ర బడ్జెట్ పై తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి తీవ్ర స్థాయిలో స్పందించారు. ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్ వలన ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని అన్నారు. పిట్ట కొంచం కూత ఘనం అనిపించేలా ఉందని విమర్శించారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు నిధుల కేటాయింపు చూసినట్లయితే భారీగా లబ్ధిదారుల సంఖ్యలో కోత పడుతుందనే వాస్తవాలని చెప్పకనే చెబుతుందని అన్నారు. ప్రజలు, ప్రతిపక్ష పార్టీ నుంచి వస్తున్న ఒత్తిళ్లను తట్టుకోలేక ఈ రెండు పథకాలకు నిధులు కేటాయించినట్లు కనిపిస్తుందన్నారు. సూపర్ సిక్స్ హామీలలో మిగిలిన పథకాలు అయిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 పథకాలకు మోక్షమెప్పుడో చెప్పలేని దయనీయ స్థితిలో ఈ బడ్జెట్ ప్రతిబింబిస్తుందని అన్నారు. దీపం సిలిండర్లకు, పింఛన్ల పథకాలకు కూడా ఈ బడ్జెట్ లో నామ మాత్రపు నిధులు కేటాయించారని వెరసి లబ్ధిదారుల కోత తప్పేలా లేదని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి, కేవలం అంకెల గారడీ చేయడం దారుణమని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి వ్యాఖ్యానించారు. ప్రజలు ఈ అసమతుల్య బడ్జెట్‌ను ఖండించాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 28)

నెహ్రూ యువ కేంద్ర, పిఆర్ఆర్, వి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్రరెడ్డి పాల్గొన్నారు. ముందుగా కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి సుజాత మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పై అవగాహన చేయాల ముఖ్యం అని సైన్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ మధు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటాం అని, భారతదేశానికి సీవీ రామన్ ఎఫెక్టు కనుకోవటం ద్వారా మన దేశానికి నోబెల్ బహుమతి అందుకున్నారు అని సైన్స్‌లో అదే మొదటి సారి మనకు బహుమతి రావటం అని అన్నారు. విద్యార్థులు సైన్స్ పై అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు. అనంతరం జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్రరెడ్డి మాట్లాడుతూ ముందుగా యువతకు జాతీయ సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు యువతలో నైపుణ్యాలు పెంపొడిందేడానికి అనేక విధాలుగా కృషి చేస్తుంది అని వాటిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలి అని అన్నారు. వికసిత భారత్ 2047 కి మన భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని అన్ని రంగలో ముందు ఉండాలి అని ముఖ్యంగా సైన్స్ పై అవగాహన కలిగి మన దేశాన్ని ముందుకు తీసుకొని పోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరు పై ఉంది అని దాదాపు మన దేశంలో యువత అధిక సంఖ్యలో ఉన్నారు అని అందరూ కృషి చేస్తే అభివృధి చెందిన దేశంగా చాలా త్వరగా మారుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, నేషనల్ యూత్ వాలంటీర్ శరవణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కావలి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

## జాయింట్ కలెక్టర్ కార్తీక్

(షణ్ముఖ వెలుగు, కావలి, ఫిబ్రవరి 28)

జిల్లావ్యాప్తంగా 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. కావలి నియోజకవర్గంలో గ్రామాలవారీగా రైతులకు అందుబాటులో వుండేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయని ఆయన చెప్పారు. కావలి మండలంలో ఆముదాలదిన్నె, అన్నగారిపాలెం-1, చెంచుగానిపాలెం, గౌరవరం, తాళ్లపాలెం, తుమ్మలపెంట-1, 2, చెన్నాయపాలెం, పెదపుత్తేడుపాలెం, అనేమడుగు, సర్వాయపాలెం, రుద్రకోట, చలంచర్ల, కొత్తపల్లి, సిరిపురం. అల్లూరు మండలంలో అల్లూరు-1, అల్లూరు-2, బీరంగుంట, నార్తుమోపూరు, సింగపేట, అల్లూరు-3,4, గోగులపల్లి, గ్రద్దగుంట, ఇస్కపల్లి-1,2 ఇందుపూరు, పురిణి. బోగోలు మండలంలో బోగోలు-1, కడనూతల, జువ్వలదిన్నె, జెపి గూడూరు, ఎనుగులబావి, నాగులవరం, ముంగమూరు, కోవూరుపల్లి, బోగోలు-4, బిట్రగుంట, తాళ్లూరు. దగదర్తి మండలంలో బోడగుడిపాడు, చెన్నూరు, దగదర్తి, ధర్మవరం (మనుబోలుపాడు), దామవరం (కేకే గుంట), దుండిగం, కాట్రాయపాడు, వెలుపోడు, ఉలవపాళ్ల, శ్రీరామపురం (పెద్దపుత్తేడు), తడకలూరు, తురిమెర్ల. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లకు సంబంధించి సిబ్బందిని నియమించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. రైతులందరూ ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# ఇది దగా కోరు... దివాలా కోరు బడ్జెట్
# ఇది సంక్షేమ బడ్జెట్ కాదు సంక్షోభ బడ్జెట్

## పేదలు, రైతులు, మహిళలు, నిరుద్యోగుల వ్యతిరేక బడ్జెట్
## బడ్జెట్ కేటాయింపుల్లో వెనుకబడిన ప్రకాశం జిల్లాకు అన్యాయం
## ఏపీసీసీ అధికార ప్రతినిధి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 28)

కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయి తొలి బడ్జెట్ దగా కోరు, దివాలా కోరు బడ్జెట్ అని, సంక్షేమ బడ్జెట్ కాదు సంక్షోభ బడ్జెట్ అని, పేదలు ,రైతులు, మహిళలు, నిరుద్యోగుల వ్యతిరేక బడ్జెట్ సంఖ్య ఘనం - కేటాయింపులు శూన్యం - అంతా అంకెల గారడి - అభూత కల్పన.. దశ-దిశ లేని, పస లేని బడ్జెట్ ఇది, రాష్ట్రం గుల్ల.. బడ్జెట్ అంతా డొల్ల. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా, ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారు. సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారు. ఇతర హామీలకు ఎగనామం పెట్టారని వెనుకబడిన ప్రకాశం జిల్లాకు బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం చేశారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా శుక్రవారం ఓ ప్రకటనలో తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇది మంచి ప్రభుత్వం కాదు.. ముంచే ప్రభుత్వం అని తొలి బడ్జెట్‌తోనే నిరూపితం అయ్యిందని, సూపర్ సిక్స్ పథకం కాస్త సూపర్ ఫ్లాప్ అయిందని, అన్నదాత సుఖీభవ పథకానికి కేవలం రూ.6,300 కోట్లు కేటాయించడం అరకొరనే అని, పీఎం కిసాన్ పథకం నుండి సంవత్సరానికి 6000తో కలిపి 20,000 ఇస్తామని చెప్పినటువంటి రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో తన వాటాగా 2000 రూపాయలు రైతుల అకౌంట్లో జమ చేసిందని, రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు ఈ పథకాన్ని అమలు చేస్తారని ఎదురుచూస్తున్నారని సైదా తీవ్రంగా విమర్శించారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతుంటే ముష్టి రూ.300 కోట్లు ధరల స్థిరీకరణ నిధికి ఇవ్వడం ద్రోహమే నని, చెత్త ఎత్తేసే పథకం స్వచ్ఛ్ ఆంధ్ర పథకానికి 800 కోట్లు కేటాయించి తద్వారా రైతుల్ని అవమాన పరచడమేనని ఆయన అన్నారు. తల్లికి వందనం పథకానికి నిధుల్లో కోత పెట్టారని, రాష్ట్రంలో 84 లక్షల మంది విద్యార్థులకు కావాల్సింది రూ.12,600 కోట్లు అయితే. రూ.9,407 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. అంటే దాదాపు రూ.3 వేల కోట్ల మేర విద్యార్థుల సంఖ్య తగ్గించదలుచుకున్నారా? అని ఆయన ప్రశ్నించారు. దీపం 2 పథకానికి ఏడాదికి అవసరం అయిన నిధులు సంఖ్య రూ.4500 కోట్లు. బడ్జెట్‌లో ఉచిత సిలిండర్ల పథకానికి కేటాయింపులు రూ.2601 కోట్లు. కోటిన్నర లబ్ధిదారులు ఉండగా సగం మేర కోత పెట్టదలుచుకున్నారా? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు. రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ లో నెలకు రూ.350 కోట్లు కేటాయించే పథకానికి. నిధులు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వానికి మనసు రాలేదని, నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకాన్ని మాయం చేశారని, కోటిన్నర మంది మహిళలను అన్యాయం చేశారని సైదా నిశితంగా విమర్శించారు. రూ.10 లక్షల వరకు ఉచిత రుణాలు అని చెప్పి ఒక్క రూపాయి కేటాయించకుండా డ్వాక్రా మహిళలను మోసం చేశారని నిరుద్యోగ భృతి పథకం ఊసే లేదు. జాబ్ క్యాలెండర్ ప్రస్తావనే లేదు. నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు ఇస్తామని చెప్పి బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా 50 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేశారని, ప్రభుత్వ ఉద్యోగులను వంచించారని సైదా అన్నారు. రాష్ట్ర రాజధానికి ఒక్క కేవలం రూ.6,000 కోట్ల రూపాయలు కేటాయించి అప్పులతోనే అమరావతి కట్టాలని చూడటం అవివేకానికి నిదర్శనం అని, రాష్ట్ర ప్రజలను మోసం చేసి , ఎన్నికల హామీలను గాలికి వదిలేసి మసి పూసి మారేడు కాయ చేశారని, ఈ బడ్జెట్‌లో విజన్ లేదు, విజ్ఞం లేదు, కేవలం ఇంద్రజాలమే.మిషన్ లేదు మీనింగ్ లేదు కేవలం మహేంద్రజాలమేనని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ఎద్దేవా చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి

## జాయింట్ కలెక్టర్ కార్తీక్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 28)


ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ కోరారు. ధాన్యం రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు విక్రయించుకునేందుకు అనుకూలంగా జిల్లాలో 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. నెల్లూరు రూరల్ మండలం కలివేలిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన సదుపాయాలు, తేమ శాతాన్ని పరీక్షించే పరికరాలు, సరిపోవు గోతపు సంచులు, హమాలీలు తదితర విషయాలను పరిశీలించి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దళారుల బారిన పడి రైతులు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను పొందవలసిందిగా రైతులకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కోరారు. ఈ సందర్భంగా కలివేలిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి వేబ్రిడ్జి, అదనపు గిడ్డంగి ఏర్పాటు చేయవలసిందిగా రైతులు కోరగా తగు ప్రతిపాదనలు పంపవలసిందిగా డిసిఒకు సూచించారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల సక్రమ నిర్వహణకు సహకార, పౌరసరఫరాల, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా కృషి చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప, పౌర సరఫరాల సంస్థ డి యం అర్జున్ రావు, డీఎస్ఓ అంకయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయాలి

## జాయింట్ కలెక్టర్ కార్తీక్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 28)

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం లేకుండా అనుమతులను మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తుల పురోగతి, పిఎంఈజిపి రుణాల మంజూరు, క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం మొదలైన అంశాలను జిల్లా పరిశ్రమలశాఖ జీఎం ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు సంబంధించి అన్ని అనుమతులను ఆయాశాఖల అధికారులు సత్వరమే మంజూరు చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దిష్ట గడువు కంటే ముందుగా అనుమతులు ఇవ్వాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియను వేగవతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గోల్డ్ క్లస్టర్ ఏర్పాటుకు సంబంధిత నిర్వాహకులు ముందుకు రానందున ప్రభుత్వ ఆదేశాల మేరకు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రింటింగ్ క్లస్టర్ నిర్వాహకులు మల్లికార్జున్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కేశవరావు తదితరుల విజ్ఞప్తి మేరకు ప్రింటింగ్ క్లస్టర్ ఏర్పాటుకు ఇదివరకే ఆమంచర్ల వద్ద కేటాయించిన భూమికి బదులు కేకే గుంట, అనంతవరం వద్ద ఏపీఐఐసీ ఆధ్వర్యంలో వున్న భూమిని పరిశీలించి కేటాయించాలని ఏపీఐఐసీ అధికారులకు సూచించారు. చిన్న, మధ్యతరగతి పరిశ్రమలను ప్రోత్సహించేందుకు పిఎంఈజిపి రుణాలను విరివిగా మంజూరు చేయాలని సూచించారు. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని, ఆ మేరకు అనువైన స్థలాలను ఎంపిక చేసి నివేదిక పంపాలని ఏపీఐఐసి అధికారులను ఆదేశించారు. నారంపేట మెగా ఇండస్ట్రియల్ పార్క్ వద్ద విద్యుత్, తాగునీరు ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎపిఐఐసి జడ్ఎం శివకుమార్, డిప్యూటీ జోనల్ మేనేజర్ సురేష్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, ఎల్‌డిఎం శ్రీకాంత్ ప్రదీప్, ఇరిగేషన్ ఎస్ఈ దేశ్‌నాయక్, డిటిసి చందర్, ప్రింటింగ్ క్లస్టర్ నిర్వాహకులు బూదూరు మల్లికార్జున్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కేశవరావు, కమిటీ సభ్యులు ఎపికె రెడ్డి, ఒమ్మిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.





# డాక్టర్ రేష్మ, సునీల్ గవాస్కర్ దంపతులకు సన్మానం









(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, ఫిబ్రవరి 28)

మండలంలోని కామేపల్లి పిహెచ్‌సీ ప్రాథమిక హాస్పటల్‌లో పని చేస్తున్న వైద్యురాలు డాక్టర్ జి రేష్మ 2025 నీట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఏలూరు జనరల్ మెడిసిన్ కాలేజీలో సీటు సాధించారు. మెడిసిన్ పై చదువులకు వెళుతున్న తరుణంలో పెట్లూరు, కొండేపి, కామేపల్లి హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ రేష్మ సునీల్ గవాస్కర్ దంపతులను ఘనంగా సత్కరించారు. 2019 నుండి డాక్టర్ రేష్మ కామేపల్లి వైద్యురాలుగా 2020 నుంచి డాక్టర్ సునీల్ గవాస్కర్ పెట్లూరు వైద్యుడిగా కరోనా మహమ్మారి విలయతాండవం చేస్తున్న రోజుల్లో కొండపి జరుగుమల్లి కొండేపి ప్రజలకు ఎన్నో సేవలందించారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉన్నత వైద్యులుగా ప్రశంసలు అందుకున్నారు. ఈ మూడేళ్లు ఉన్నత విద్యను అభ్యసించి ప్రకాశం జిల్లా వైద్య అధికారిగా మళ్లీ రావాలని సిబ్బంది ఆకాక్షించారు.

# ఇంటర్ విద్యార్థులను హాల్ టికెట్ల కోసం ఇబ్బందులు పెట్టొద్దు

## రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి
## ఏ ఒక్కరు ఫిర్యాదు చేసినా కఠిన చర్యలు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 28)

ఇంటర్మీడియట్ విద్యార్థులను ఫీజుల బకాయిల పేరుతో హాల్ టికెట్ల కోసం ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు చేపడతామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం నెల్లూరు ఆర్ఐఓతో ఫోన్లో మాట్లాడారు. నెల్లూరు జిల్లాలోని ఇంటర్మీడియట్ కళాశాలలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి హాల్ టికెట్లకు సంబంధించి ఎక్కడా కూడా ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించాలన్నారు. ఇంటర్మీడియట్ హాల్ టికెట్లకు సంబంధించి విద్యార్థులు నేరుగా డౌన్లోడ్ చేసుకునే సౌకర్యం ఉందని, ఇలాంటి హాల్ టికెట్లకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలన్నారు.

# ఇంటర్ విద్యార్థికి సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ చేయిత

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 28)




నెల్లూరు దర్గామిట్టలో నివాసం ఉండే మహమ్మద్ ఫిరోజ్ అనే విద్యార్థి పదవ తరగతిలో 600కు 579 మార్కులు సాధించాడు. వారిది చాలా పేద కుటుంబం. ప్రముఖ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అయితే ఇంటర్ ఎగ్జామ్స్ దగ్గర పడతా ఉండటంతో కాలేజీలో ఫీజు చెల్లించకపోవడంతో హాల్ టికెట్ రాదని మనస్థాపానికి గురయ్యాడు. ఇంకా ఇంటర్ మొదటి సంవత్సరం కోల్పోతానని బాధకు గురయ్యాడు. విషయం తెలుసుకున్న సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ ఎస్కే సర్దార్ భాష, రవి అంగోలా, సాయి వీణ హాస్పిటల్ ఎండి దాతల సహకారంతో కాలేజీలో చెల్లించవలసిన 22 వేల రూపాయలను చెక్కు రూపంలో చెల్లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అత్తహర్, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

# వెలిగొండ ప్రాజెక్టుగా నిధులు కోరుతూ పాదయాత్ర చేస్తాం

## విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్




(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఫిబ్రవరి 28)

వెలుగొండ ప్రాజెక్టు నిధులు కోరుతూ పాదయాత్ర చేస్తానంటూ ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ విలేకరుల సమావేశంలో అన్నారు. శుక్రవారం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై విలేకరుల సమావేశంతో మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశానికి, ఆంధ్ర రాష్ట్రానికి దాదాపు 25 లక్షల మందికి తాగునీరు అందించి, నాలుగున్నర లక్షల ఎకరానికి సాగునీరు అందించే బ్రహ్మాండమైన వెలుగొండ ప్రాజెక్టుకు నీరుకార్చటం, వక్రబుద్ధి ప్రదర్శించడం బాధాకరమని అన్నారు. కూటమి ప్రభుత్వం మంత్రులు వెలుగొండ ప్రాజెక్ట్ సందర్శించినప్పుడు ఈ ప్రాజెక్టుకు వేలకోట్లు అవసరమని చెప్పి ఈ రోజు తక్కువ నిధులు కేటాయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రెండు టెన్నల్స్ పూర్తయిన కూడా చిన్నచిన్న వర్కులకు దాదాపు 9 నెలల నుంచి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఏ ఒక్కరిపై ఖర్చు చేయకుండా ఈ రాష్ట్రంలో ఒక దగా ప్రభుత్వం నడిపిస్తూ వెలుగొండ ప్రాజెక్టుని నిరివీర్యం చేస్తున్నారో వారు ఇచ్చినటువంటి బడ్జెట్లో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. పశ్చిమ ప్రకాశానికి సంజీవనైన వేలుగొండ ప్రాజెక్టు ఈ బడ్జెట్లో కేవలం 359 కోట్లు మాత్రమే కోటం ప్రభుత్వం వచ్చి 9 నెలలు పూర్తి చేసుకొని బడ్జెట్ ప్రవేశపెట్టి 359 కోట్లు మాత్రమే ఇస్తే ఈ ప్రాజెక్టు పూర్తవుతుందా అనే ప్రశ్నించారు. ఆర్ అండర్ ప్యాకేజ్ కి దాదాపు 1,000 కోట్లు కేటాయించాల్సి ఉంటే కేవలం 116 కోట్లు కేటాయించారు. 116 కోట్లతో ఎంతమందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేస్తారు అని ప్రశ్నించారు. వెలుగొండ ప్రాజెక్టు అంటే మీకు అంత అశ్రద్ధ ఎందుకు అన్నారు. పశ్చిమ ప్రకాశంలో ఉన్నటువంటి ఈ మండలాలపై మీకూటం ప్రభుత్వానికి ఎందుకు ఇంత చిన్నచూపు అన్నారు. వ్యవసాయంపై ఆధారపడి వ్యవసాయాన్ని నమ్ముకుని ఉండే రైతులంటే ఎందుకు మీకు ఇంత చిన్నచూపు అన్నారు. పశ్చిమ ప్రకాశంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గానికి వైసీపీ అంటే బలమైన ఓటింగ్ ఉండటమే కడుపు మంట అని గుర్తు చేశారు. మీరు చెప్పినటువంటి మాటలకు సిద్ధాంతాలకు విలువలు లేవా, వెలుగొండ ప్రాజెక్టు అవసరం లేదా ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి ఎందుకు వస్తుంది. ఈ చంద్రబాబు నాయుడు ఆలోచనలు ఎందుకు మారడం లేదు. పశ్చిమ ప్రకాశం ఉన్న టిడిపి నాయకులు ఎందుకు మొద్దు నిద్రలో ఉన్నారో అర్థం కావటం లేదన్నారు. పశ్చిమ ప్రకాశంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు గెలిచి వెలిగొండ ప్రాజెక్టుపై ఎందుకు నోరు మెదపడం లేదు. వెలుగొండ ప్రాజెక్టు పై నిర్వీర్యం చేస్తున్నటువంటి ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడలేక, ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టలేక ఏం చేయాలనే అనుకుంటున్నారో అన్నారు. ప్రాంత ప్రజలను వంచించి దగా చేయాలని ఆలోచిస్తున్నారా ప్రతి ఒక్కరు గమనించండి. పశ్చిమ ప్రకాశ ప్రాంతంలోని మార్కపురం ఒక జిల్లాగా ఏర్పాటు చేస్తానని మాటని కూడా పక్కదారి పట్టిస్తారా అనే చేశారు. చంద్రబాబు నాయుడు మాటలను ఈ విధానాలను ప్రజలు పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తూ ప్రజలలో కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుంది. టిడిపి నాయకులు వైసిపి నాయకులు పై కేసులు పెట్టి ఒక్కొక్కరిని మబ్బ పెడుతుందన్నారు. బడ్జెట్లో ప్రవేశపెట్టిన నామమాత్రపు బడ్జెట్ లో వెలుగొండ ప్రాజెక్టు మరోసారి దగాకు గురవుతుందని అన్నారు. దీనిపై పెద్ద ఎత్తున వైయస్సార్ పార్టీ నాయకులు నిరసన చేస్తూ, ఖండిస్తూ, వెలిగొండ ప్రాజెక్టు మీద రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున 5 మండలాల నుంచి ప్రజల మద్దతుతోటి పాదయాత్ర చేస్తూ ప్రతి ఒక్కరిని కలుపుకొని మా నియోజకవర్గ హెడ్ క్వార్టర్ ఎర్రగొండపాలెం నుంచి వెలుగొండ ప్రాజెక్టుకు పాదయాత్ర చేస్తానన్నారు. ప్రభుత్వంపై తప్పుడు విధానాలను ఎండగడతామన్నరు. పశ్చిమ ప్రకాశంలోని మంత్రులు మొద్దు నిద్ర లేచి మీ నిరసనను చంద్రబాబు నాయుడుకు తెలియజేయండి అన్నారు.

## ఎస్సీల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఏపీ ప్రభుత్వం

### ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 28)

అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎస్సీలకు 20వేల కోట్లకు పైగా కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కూటమినేతలకు కృతజ్ఞతలు తెలిపారు ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో ఎస్సీలకు ఒక్క రూపాయి కూడా జగన్మోహన్ రెడ్డి కేటాయించకపోగా దళితులను దారుణంగా అవమానపరిచారని ఎద్దేవా చేశారు. కేటాయించిన బడ్జెట్ ద్వారా ఎస్సీ కుటుంబాలలో ఎస్సీ కార్పొరేషన్ అందించే లోన్‌లు ద్వారా ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందని, ఎస్సీల ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందటానికి కారణమైన కూటమి నేతలకు రాష్ట్రంలో ఉన్న దళితులందరి తరుపున ధన్యవాదాలు తెలిపారు. దళితుల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అలేటి జయరాజు, లూర్దు రాజు, అనిల్, రమేష్ పాల్గొన్నారు.

## ప్రకాశం అభివృద్ధికి నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేశారు

### సిపిఐ (యం) జిల్లా కార్యదర్శి యస్ కె మాబు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 28)

రాష్ట్ర బడ్జెట్లో వెనుకబడిన ప్రకాశం జిల్లా అభివృద్ధికి తగిన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేశారని సిపిఐ(యం) జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అత్యంత ప్రాధాన్యతకలిగిన వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేయడానికి 4 వేల కోట్లు అవసరమౌతాయని ప్రాజెక్టను ఇటీవల సందర్శించిన నీటిపారుదల శాఖా మంత్రి ప్రకటించారు. బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి 2027 నాటికి ప్రాజెక్టును పూర్తిచేస్తామని చెప్పారు. తీరా నేడు బడ్జెట్లో నిధులు నామమాత్రంగా కేటాయించారు. ఈతీరున కేటాయింపులతో ప్రాజెక్టు ఎప్పటకి పూర్తి అవుతోందో అని జిల్లా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే పరిశిలించి బడ్జెట్లో సవరణలు చేసి వెలుగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాము. జిల్లాలోని గుండ్లకమ్మ, సంగమేశ్వరం, పాలేటిపల్లి, మొదలైన ప్రాజెక్టుల పనులు పూర్తిచేసేందుకు అవసరమైన నిధులు కేటాయించాలి. జిల్లాకు చెందిన దొనకొండ కారిడార్, కనిగిరి నిమ్జ్ ప్రాంతంలో మౌళిక వసతులు కల్పించేందుకు నిధులు కేటాయించాలి, పరిశ్రమలు నెలకొల్పేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ఆంధ్రకేసరి యూనివర్శిటి భవన నిర్మాణాలకు, అన్నీ కోర్సులు ఏర్పాటుకు అవసరమైన నిధులు బడ్జెట్లో కేటాయించాలి. జిల్లా వెనుకబాటు నుండి. బయటపడేందు ప్రత్యేక నిధులు కేటాయించాలని సిపిఐ (యం) జిల్లా కమిటి డిమాండ్ చేస్తుందన్నారు.

## మంచి బడ్జెట్ ప్రవేశపెట్టారు

### ప్రకాశం జిల్లా బిజెపి అధ్యక్షుడు సేగ్గం శ్రీనివాసరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 28)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నేడు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవలు బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యాలయంలో ప్రకాశం జిల్లా బిజెపి అధ్యక్షులు సేగ్గం శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవలు మంచి బడ్జెట్ ను ప్రవేశపెట్టారని హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ బడుగు, బలహీన వర్గాలకు అనుకూలంగా ఉందని అన్నారు. మాజీ బిజెపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు పీవీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయానికి పెద్దపీట వేయటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ మాట్లాడుతూ బడ్జెట్లో బడుగు , బలహీన వర్గాలకు పెద్దపీట వేశారని అన్నారు. ఆంజనేయులు మాట్లాడుతూ తాగునీటి ప్రాజెక్టులకు అధిక మొత్తంలో కేటాయించడం పోలవరం జాతీయ ప్రాజెక్టుకు ఆరువేల కోట్లకు పైగా కేటాయించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శివాజీ యాదవ్, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు దండు శ్రీనివాసరావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు పేముల మోజీ, బీసీ నాయకులు వీరభద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసిన బడ్జెట్

### సిపిఐ, ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 28)



ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం 3,22,859కోట్ల బడ్జెట్ ను 2025-26 సంవత్సరానికి ప్రవేశ పెట్టింది. ఈ బడ్జెట్లో ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం తరపున చంద్రబాబు ఇచ్చిన హామీలు, దీపం పథకం, ఉచిత బస్సు ప్రయాణం, మహిళల సంక్షేమం, నిరుద్యోగ భృతి, అన్నదాత సుఖీభవ, తల్లి వందనం తదితర పథకాలకు ఎటువంటి కేటాయింపులు లేవని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టి పాటి వెంకటేశ్వర్లు తీవ్రంగా విమర్శించారు. వ్యవసాయ రంగంలో రైతులు పండించిన పంటలకు ధరల స్థిరీకరణ నిధికి 3000 కోట్ల రూపాయలు కేటాయించాల్సింది ఉండగా,300 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిషాన్ పథకానికి 13,500 కోట్ల రూపాయలు అవసరం ఉండగా 6, 300 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. వైద్య,విద్యారంగానికి 6% శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా 2.5% నిధులు మాత్రమే కేటాయించారు. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు సాగునీరు తాగునీరు అందించే వెలుగొండ ప్రాజెక్టుకు 4,000 కోట్ల రూపాయలు అవసరం ఉండగా, ఈ బడ్జెట్లో 2000 కోట్ల రూపాయలు కేటాయించాలని వెలుగొండ ప్రాజెక్టు ప్రాంత ప్రజలు డిమాండ్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం విస్మరించి 359 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించింది.,వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఇవ్వాల్సిన ఆర్ఆర్ ప్యాకేజీ కింద 1000 కోట్ల అవసరం ఉండగా 116 కోట్ల మాత్రమే కేటాయించారు. అలాగే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును తిరిగి పునరుద్ధరిస్తామని వాగ్దానం చేసిన కూటమి రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమం విస్మరించింది ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి నిధులు కేటాయింపులో కోత విధించారు. వ్యవసాయ కూలీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు 3000 కోట్ల రూపాయలు ధరల స్థిరీకరణ నిధికి కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో దీపం పథకం కింద కోటి 55 లక్షల కనెక్షన్ ఇవ్వగా ఈ బడ్జెట్లో 90 లక్షలకు మాత్రమే కేటాయింపులు కేటాయించారు. ఎన్నికల్లో ఓటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అనేక హామీలు ఇచ్చింది ముఖ్యంగా సూపర్ సిక్స్ దీపం పథకం జీరో వడ్డీలు మహిళలకు 1500 రూపాయలు తదితర అనేక హామీలను కోటం ప్రభుత్వం ఇచ్చింది కానీ ఈ బడ్జెట్లో ఫ్రీ బస్సు ఈ బడ్జెట్‌లో ఆ హామీల అమలుకు ఎటువంటి కేటాయింపులు కేటాయించలేదు.

## ఇది ప్రజల ఆకాంక్షల బడ్జెట్

### కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ అద్భుతంగా ఉంది

### అభివృద్ధి, సంక్షేమంతో పాటు

### హామీల అమలుకు బడ్జెట్‌లో ప్రాధాన్యత

### నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 28)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన 2025-26 పూర్తిస్థాయి బడ్జెట్ అన్ని వర్గాల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర పునఃనిర్మాణం దిశగా రూ.3.22 లక్షల కోట్లతో అభివృద్ధి,సంక్షేమమే ఎజెండాగా బడ్జెట్ కేటాయింపులు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు భారీ కేటాయింపులు చేయడం సంతోషదగ్గ విషయమన్నారు. వ్యవసాయశాఖ బడ్జెట్ రూ.48,340 కోట్లు కేటాయించడం ద్వారా ఇది రైతు పక్షపాత ప్రభుత్వమని నిరూపించిందన్నారు. వ్యవసాయంపై ప్రధానంగా ఆధారపడిన నెల్లూరు జిల్లాలో లక్షలాదిమంది రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు రూ.18,020 కోట్లు అధిక కేటాయింపులు చేయడం హర్షించదగ్గ విషయమని ప్రస్తావించారు. బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్ ద్వారా బడ్జెట్ లో 23,260 కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి బాటలు వేశారని, ఆరోగ్యశాఖకు రూ.19,265 కోట్లు, పాఠశాల విద్యకు రూ.31,806 కోట్లు, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధికి రూ.18,848 కోట్లు, పురపాలన శాఖకు బడ్జెట్?లో రూ.13,862 కోట్లతో ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కేటాయింపులు చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమైందని కొనియాడారు.

## గత దశాబ్దంలో వ్యవసాయ రుణం వేగవంతమై వృద్ధి

### జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్ కుమార్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 28)

కేంద్ర బడ్జెట్ తర్వాత దేశంలో వ్యవసాయం, గ్రామీణ శ్రేయస్సు ముందడుగు వేస్తున్నదని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గత దశాబ్దంలో వ్యవసాయ రుణం వేగవంతమైన వృద్ధిని చూసిందన్నారు. వ్యవసాయానికి క్షేత్ర స్థాయి రుణాన్ని పెంచడంలో సవరించిన వడ్డీ రాయితీ కీలక పాత్ర పోషించిందన్నారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక క్రెడిట్ ఆకట్టుకునే వృద్ధిని చూపించిందనీ, 2014-15 నుండి 2024-25 మధ్య 12.98% కాంపౌండెడ్ వార్షిక వృద్ధి రేటు రూ. 8.45 లక్షల కోట్ల నుండి రూ. 25.48 లక్షల కోట్లకు పెరిగిందన్నారు అదే కాలంలో చిన్న రైతులకు రుణ సదుపాయం రూ. 3.47 లక్షల కోట్ల నుండి రూ. 14.40 లక్షల కోట్లకు పెరిగిందన్నారు . 2018లో పశుసంవర్ధక మరియు మత్స్య సంపదకు కూడా కేసీసీ రుణాలు విస్తరించబడ్డాయనీ, ఈ ప్రయత్నాలకు మద్దతుగా 2024-25లో బడ్జెట్ కేటాయింపులు రూ. 6000 కోట్ల నుండి రూ. 22600 కోట్లకు గణనీయంగా పెరిగాయన్నారు. 2006-07 నుండి ద్రవ్యోల్బణం మరియు సాగు ఖర్చు పెరిగినప్పటికీ ప్రస్తుత రూ. 3.00 లక్షల క్రెడిట్ పరిమితిలో సవరణ లేదన్నారు. అధిక వడ్డీ రేట్లతో అనధికారిక క్రెడిట్ వనరులపై అధిక ఆధారపడటం అనుబంధ కార్యకలాపాలకు రూ. 2.00 లక్షలకు మాత్రమే పరిమిత క్రెడిట్ యాక్సెస్, తద్వారా పాడి, పౌల్ట్రీ , మత్స్యకారులకు వర్కింగ్ క్యాపిటల్ అవసరాన్ని పరిమితం చేస్తుందన్నారు. 2025 బడ్జెట్ ప్రకటన కేసీసీ ద్వారా క్రెడిట్‌లో మెరుగుదలను ప్రకటించిందన్నారు. 7.70 కోట్ల మంది రైతులు, మత్స్యకారులు మరియు పాడి రైతులకు స్వల్పకాలిక రుణాలను సులభతరం చేస్తుందన్నారు. సవరించిన వడ్డీ రాయితీ కింద రుణ పరిమితిని కేసీసీ ద్వారా రూ. 3.00 లక్షల నుండి 5.00 లక్షలకు పెంచుతారన్నారు. రైతులు అధిక విలువ కలిగిన ఉద్యానవన, వాణిజ్య పంటలు మరియు అనుబంధ కార్యకలాపాలలో పెట్టుబడి పెట్టడానికి , ప్రోత్సహించడానికి ప్రోత్సహిస్తుందనీ ఆయన పేర్కొన్నారు.

## రవి ఆకస్మిక మరణం తీరని లోటు

### మాల నహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండేల కృష్ణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 28)




పేర్నమిట్ట, అంబేద్కర్ నగర్ నివాసి, మాల మహాసభ కార్యకర్త, పెయింట్ మేస్త్రి తిప్పగుడిశ, రవి అనారోగ్యంతో మరణించగా,అతని మృత దేహానికి పూలమాలతో నివాళి అర్పించిన,మాల మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండేల కృష్ణ, దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు, ఈ సందర్భంగా మాట్లాడుతూ రవి ఆకస్మిక మరణం వారి కుటుంబానికి తీరని లోటని,అతని ఆత్మకు సాంతి చేకూరాలని, వారి కుటుంబానికి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సంక్షేమానికి, అభివృద్ధికి పెద్ద పీటవేసిన బడ్జెట్

## ఎంపీ మాగుంట



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 28)

రాష్ట్ర శాసనసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 2025-26 సంవత్సరానికి రూ.3,22,359 కోట్లతో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెటులో సంక్షేమానికి, అభివృద్ధికి పెద్ద పీటవేశారు. వ్యవసాయ రంగానికి రూ.48,341 కోట్లతో ప్రత్యేక బడ్జెటుతో పాటు మిగతా రంగాలకు కూడా బడ్జెటులో సముచిత స్థానం కల్పించారు. సంకీర్ణ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన అపూర్వమైన తీర్పుకనుగుణంగా బడ్జెటు రూపొందించడం ప్రశంసనీయమని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి అన్నారు.

**బడ్జెటులోని ముఖ్యాంశాలు:** వైద్య-ఆరోగ్యానికి రూ.19,264 కోట్లు, పాఠశాల విద్యకు రూ. 31,805 కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు, పరిశ్రమలకు రూ. 3,156 కోట్లు, ఇంధన రంగానికి రూ.13,600 కోట్లు, రోడ్లు భవనాలకు రూ. 8,785 కోట్లు, యువజన శాఖకు రూ.469 కోట్లు, ఎస్.సి. లకు రూ.20,281 కోట్లు, ఎస్.టి. లకు రూ. 8,159 కోట్లు, బి.సి. లకు రూ.47,456 కోట్లు, మైనారిటీలకు రూ.5,434 కోట్లు, మహిళ -శిశు సంక్షేమానికి రూ.4,332 కోట్లు, గ్రామీణాభివృద్ధికి రూ.18,847 కోట్లు, పట్టణాభివృద్ధికి రూ.13,862 కోట్లు, గృహనిర్మాణానికి రూ. 8,570 కోట్లు, నైపుణ్యాభివృద్ధికి రూ. 1,228 కోట్లు, పౌర సరఫరాలకు 3,806 కోట్లు, తల్లికి వందనానికి రూ.9,407 కోట్లు, యన్.టి.ఆర్. పెన్షన్లకు రూ.27,518 కోట్లు, దీపం పథకానికి రూ. 2,601 కోట్లు, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు, జలవనరులకు రూ. 18,019 కోట్లు, అన్నదాత సుఖీభవ - పి.యం. కిసాన్‌కు రూ.9,400 కోట్లు, జల జీవన్ కు రూ.2,800 కోట్లు, మత్య శాఖకు రూ.450 కోట్లు, స్వర్ణాంధ్రప్రదేశ్ కు రూ.820 కోట్లు, మద్యాన్న పథకానికి రూ.3,486 కోట్లు, పోలవరానికి రూ.6,705 కోట్లు, పబ్లిక్ - ప్రైవేటు భాగస్వామ్య వినూత్న పథకానికి రూ.2,000 కోట్లతో పాటు అన్ని రంగాలకు నిధులు సముచితంగా కేటాయింపు చేశారు. విభజన లోటుతో పాటు, గత ప్రభుత్వ అసమర్ధ పాలనతో, బాగా వెనుకబడిన రాష్ట్ర ప్రగతి పునర్నిర్మాణానికి పీఎం నరేంద్ర మోదీ సహకారంతో పాటుపడుచున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధితో పాటు అన్ని రంగాలకు సముచిత స్థానం కల్పించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యవసాయ శాఖ మంత్రి కె అచ్చెన్నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర బడ్జెట్లో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం

## టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 28)

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత కల్పించారని టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ పై శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదాయం, అప్పులు బేరీజు వేసుకుంటూ ప్రాధాన్యత క్రమంలో పథకాల అమలుకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం తాజాగా మరో అడుగు ముందుకు వేసిందని గోగినేని రామారావు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలు, మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకుందని తెలిపారు. పాఠశాల, ఉన్నత విద్య, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, పురపాలక, జల వనరులు, గృహ నిర్మాణ శాఖలకు నిధులు కేటాయించిన కూటమి ప్రభుత్వం చేపట్టి అభివృద్ధిని చెప్పకనే చెప్పిందని అభిప్రాయపడ్డారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు బడ్జెట్లో పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిన ప్రభుత్వం రైతు పక్షపాతిగా నిలిచిందని తెలిపారు. పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు అన్ని రంగాల అభివృద్ధికి ముందుచూపుతో నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.


# 16న హాలో మాల - చలో ఒంగోలు జయప్రదం చేయండి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 28)



దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు ,దండేల కృష్ణ మాల మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఫిబ్రవరి 28వ తేదీన చీమకుర్తిలోని ,అంబేద్కర్ నగర్ లోని,అంబేద్కర్ విగ్రహం దగ్గర, మాల మహాసభ జిల్లా కన్వీనర్ వేమా బాలకోటి అధ్యక్షతన మాలల సాంస్కృతిక కళా జాతరల కరపత్రం ఆవిష్కరణ జరిగినది.అనంతరం డాక్టర్ చప్పిడి.వెంగళరావు ,దండేల.కృష్ణలు సంయుక్తంగా మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన చీమకుర్తిలో జరగవలసిన మాలల సాంస్కృతిక కళా జాతరలు కు,రాష్ట్ర నలు మూలల నుండి రెండు వేల మంది కళా కారులు రావడం వలన వారికి అకామి డేసన్ మరియు ట్రాన్స్ పోర్ట్ సౌకర్యాల దృష్ట్యా,నిర్వాహకుల అభిప్రాయాల నిర్ణయం మేరకు మార్చి16వ తేదీన ఒంగోలు అంబేద్కర్ కళా ఆడిటోరియంలో మాలమహాసభ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో లక్ష మంది మాల కుటుంబాలు కళల మీద ఆధారపడి జీవిస్తున్నారు. వీరికి ఈ రోజు వరకూ ప్రభుత్వాల నుండి ఎటువంటి పథకాలు,పెన్షన్ లు అందలేదు అని అన్నారు.లక్ష కుటుంబాల మాల కళా కారులకు ప్రభుత్వం నుంచి పెన్షన్ లు,సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని ,డిమాండ్ తో ఈ కళా జాతరలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్‌పాడు నియోజక వర్గ మాల మహాసభ కన్వీనర్ మట్టి గుంట రామాంజి, ఆహ్వాన సంఘం సభ్యులు చావాబత్తిన బ్రహ్మయ్య, బత్తుల శ్రీనివాసరావు, అంబేద్కర్ యూత్ పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుడు శంకర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఆకుపాటి వెంకటేశ్



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 28)

ఈ నెల 28వ తేదీన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు దంతుల శంకర్ అనారోగ్య బారినపడ్డారు. ఈ సందర్భంగా వైద్య ఖర్చుల నిమిత్తం, పామూరు తెలుగుదేశం పార్టీ నాయకులు, పట్టణ ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేశ్, మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా రూ.5,116 డి శంకర్‌కి ఆర్థిక సాయం అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా టీడీపీ నాయకులు యస్.డి అమీర్ బాబు,టిడిపి మండల క్లస్టర్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాసులు, టిడిపి నాయకులు నీరుకట్టు రసూల్, ఉప్పల రామ్మూర్తి, తదితరులు ఉన్నారు.

# వైద్యుల, డాక్టర్ల మనసును చూరగొన్న అనంతలక్ష్మి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 28)

40 ఏళ్ల పాటు చిరు నవ్వుతో రోగులకు సేవ చేయడమే గాక వైద్యుల, డాక్టర్ల మనసును చూరగొన్న ఘనత జి జి హెచ్ నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 2 అనంతలక్ష్మికే దక్కుతుంది అని ఇంఛార్జ్ సూపరింటిండెంట్ డాక్టర్ ఎన్ కిరణ్ అనంతలక్ష్మి సేవలని కొనియాడారు. జిజిహెచ్‌లో 40 సంవత్సరాల పాటు నర్సింగ్ విభాగంలో సేవలు అందించి ఉద్యోగ విరమణ చేస్తున్న చెరుకూరి అనంతలక్ష్మి సురేష్ బాబులను ఘనంగా సన్మానించారు. నర్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి మంజేష్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండల రావు పాల్గొన్నారు. అందరికీ ఆదర్శమైన విధంగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించడం ద్వారా అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారని కొనియాడారు. అనంతం అనంతలక్ష్మి సురేష్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ అభినందన కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటర్ కె అద్దెయ్య, డెప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ బాలాజీ నాయక్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ దుర్గా దేవి, నర్సింగ్ సూపరింటిండెంట్ సంపూర్ణమ్మ, ఏడీ లక్ష్మి కుమారి , ఉదయ లక్ష్మి, శంశాద్ బేగం, వందన, సిబ్బంది మహేష్, విజయ్, శ్యామ్, హనుమంత్, అశోక్ బ్రహ్మ నాయుడు, పెద్ద సంఖ్యలో నర్సింగ్ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు అనుసరించాలి

**మీ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోండి**
**రహదారి భద్రత మనందరి బాధ్యత**
**రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో**
**ప్రతి వాహనదారుడు పోలీసులకు సహకరించాలి**
**ఎస్ఐ కే మాధవరావు**




(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఫిబ్రవరి 28)

కేంద్ర మోటార్ వెహికల్ చట్టం మార్చి ఒకటో తేదీ నుండి అమలులోకి వస్తున్నందున ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఉత్తర్వులు మేరకు హనుమంతునిపాడు ఎస్ ఐ మాధవరావు పెరిగిన ట్రాఫిక్ చలాన్ గురించి హెచ్‌ఎంపాడు పోలీస్ స్టేషన్‌లో తెలిపారు. ఈ నెల 1వ తేదీ నుండి కొత్త చలానాలు అమలులోకి వస్తున్నందున ప్రజలందరూ విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, తమ వాహనాలకి సంబంధించిన ఉపయోగంలో ఉన్న డాక్యుమెంట్స్ అన్నీ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఎవరు కూడా పెరిగిన చలానాల బారిన పడవద్దని, ప్రతి వాహనదారుడు పోలీస్ వారికి సహకరించాలని తెలియపరిచారు. ఉదాహరణకు గతంలో శిరస్త్రాణం (హెల్మెట్) లేకుండా వాహనాన్ని నడిపినందుకు 135 రూపాయలు ఉండగా, ప్రస్తుతం రూ.1000 రూపాయలు, అదేవిధంగా అన్ని రకాల చలనాలు పెరిగినాయి.) లైసెన్స్, రిజిస్ట్రేషన్, బీమా డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని,హెల్మెట్, సీటు బెల్టు ధరించాని, మరియు మద్యం తాగి డ్రైవింగ్ చేయడం చేయకూడదు. వాహనదారులు కేంద్ర మోటార్ వెహికల్ చట్టం గురించి తెలుసుకోవడం, ట్రాఫిక్ నియమాలను పాటించడం చాలా ముఖ్యమన్నారు. ఇది రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి, రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి సహాయపడుతుందన్నారు. అందరూ కూడా అమెండ్మెంట్ అయిన వాహన చట్టాన్ని గౌరవిస్తూ, అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, జరిమానాల బారిన పడకుండా ఉండాలని ప్రకాశం జిల్లా పోలీసులు ప్రజలను కోరారు.

# రహదారి భద్రత మనందరి బాధ్యత

## రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ప్రతి వాహనదారుడు పోలీసులకు సహకరించాలి

(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 28)

కేంద్ర మోటార్ వెహికల్ చట్టం మార్చి ఒకటో తేదీ నుండి అమలులోకి వస్తున్నందున జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఉత్తర్వుల మేరకు కొండపి సిఐ సోమశేఖర్, ఎస్ఐ ప్రేమ్‌కుమార్‌లు ఓ ప్రకటనలో పెరిగిన ట్రాఫిక్ చలానాల గురించి తెలిపారు. ఈ నెల 1వ తేదీ నుంచి కొత్త చలానాలు అమలులోకి వస్తున్నందున ప్రజలందరూ విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, తమ వాహనాలకి సంబంధించిన ఉపయోగంలో ఉన్న డాక్యుమెంట్స్ అన్ని కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఎవరు కూడా పెరిగిన చలానాల బారిన పడవద్దని, ప్రతి వాహనదారుడు పోలీస్ వారికి సహకరించాలని తెలియపరిచారు. (ఉదాహరణకు గతంలో శిరస్త్రాణం (హెల్మెట్) లేకుండా వాహనాన్ని నడిపినందుకు 135 రూపాయలు ఉండగా, ప్రస్తుతం రూ.1000 రూపాయలు,






అదేవిదంగా అన్నిరకాల చలనాలు పెరిగినాయి.) లైసెన్స్, రిజిస్ట్రేషన్, బీమా డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని, హెల్మెట్, సీటు బెల్టు ధరించాని, మద్యం తాగి డ్రైవింగ్ చేయడం చేయకూడదు. వాహనదారులు కేంద్ర మోటార్ వెహికల్ చట్టం గురించి తెలుసుకోవడం, ట్రాఫిక్ నియమాలను పాటించడం చాలా ముఖ్యమన్నారు. ఇది రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి, రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి సహాయపడుతుందన్నారు. అందరూ అమెండ్మెంట్ అయిన వాహన చట్టాన్ని గౌరవిస్తూ, అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, జరిమానాల బారిన పడకుండా ఉండాలని మండల ప్రజలను కోరారు.

# ప్రకాశం జిల్లాను దగా చేసిన బడ్జెట్ వెలిగొండకు నిధులు పెంచాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి యం యల్ నారాయణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 28)



కూటమి ప్రభుత్వం తొలి పూర్తిస్తాయి బడ్జట్ ను రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెలు ఘనం-కేటాంపులు సంకుచితం అన్న చందంగా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి యం.యల్. నారాయణ అన్నారు. ప్రధాన్యాతా రంగాలకు కేటాయింపులు తక్కువ ఉన్నాయని పేర్కొన్నారు. నీటి పారుదల రంగానికి 18,019కోట్లు అంకె పెద్దదిగానే కనపడుతుంది.వెలిగొండ ప్రజక్ట్ కు 359కోట్లు, ఆర్ ,ఆర్ ప్యాకేజికి 116 కోట్లు కేటాయింపుచేశారు. రాష్ట్రంలో 4పారిశ్రామిక వాడల అభివృద్ధి చేస్తామని అందులో దొనకొండకు కూడా స్థానం కల్పించడం ఆశ కల్పించినప్పటికీ ఆచరణ అనుమానమే. ఆర్థిక శాస్త్రవేత్తలు, మేధాలు చెప్పిన కొటేషన్స్‌తో మాటల గారండి చేసినప్పటికి ప్రజలకు అర్థం కాదని కూటమి నేతలు భావిస్తే తెగిన గుణపాఠం చవిచూడక తప్పదని హెచ్చరిస్తున్నాం. తక్షణ బడ్జట్‌ను పునః సమీక్ష చేసి వెలిగొండ ప్రాజక్ట్‌కు నిధులు పెంచేవిధంగా జిల్లాలోని ప్రజాప్రతినిధులు కృషి చేయాలి. లేని పక్షంలో జిల్లా ప్రజల ఆగ్రహం చవి చూడాల్సి వస్తోందన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com